# బైబిలునందు బాప్తిస్మము

> ''అయితే యేసు వారియొద్దకు వచ్చి – పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను'' (మత్తయి 28:18–20).

బైబిలులో, బాప్తిస్మము విశ్వాసంతో ఎంతగా జత చేయబడిందంటే, విశ్వాసం యొక్క మేలులు బాప్తిస్మంతో సంబంధం కలిగియుండేలా చేయబడ్డాయి. ఈ హేతువునుబట్టి, విశ్వాసంనుండి బాప్తిస్మాన్ని గాని – బాప్తిస్మంనుండి విశ్వాసాన్ని గాని వేరుచేయ కుదరదు. క్రైస్తవుడుగా చేయబడే విధానానికి సంబంధించి ఒకటి లేకుండ మరొక దానిని చర్చించ వీలుపడదు. మరియు రక్షణ యొక్క దీవెనలు రెండవది లేకుండ ఏ ఒక్క భాగంతోను జతకూడియుండవు.

నూతన యెరూషలేము బైబిలు ఫుట్ నోట్‌లో యిలా ఉంది:

> బాప్తిస్మము విశ్వాసంతో పోల్చి తారతమ్యాన్ని తెలుపలేదు గాని అది దానితో పోతుంది, ... విశ్వాసానికి బాప్తిస్మానికి పౌలు ఒకే ఫలితాలను ఆరోపించాడు. ... పాపి నీళ్లలో ముంచబడతాడు ... ఆ విధంగా క్రీస్తుతో ''సమాధి'' చేయబడతాడు (లేక పాతిపెట్ట బడతాడు) ... [గలతీ. 3:26; కొలస్సీ. 2:12 చూడు].[1]

బైబిలు యొక్క అవలోకనము లేక దృష్టినుండి విశ్వాసంతో బాప్తిస్మానికి ఉండే బాంధవ్యాన్ని బట్టి బాప్తిస్మాన్ని గూర్చిన పఠనము దాని ప్రాముఖ్యతను స్థాపిస్తుంది.

లేఖనాలను మనం పరిశీలిస్తుండగా, ఆంగ్లంలోనుండి ఆయా తర్జుమాలను కూడా చూస్తాం:

NASB - New American Standard Bible
KJV - King James Version
NIV - New International Version
NKJV - New King James Version

ఈ పఠనంలో ప్రవేశించేవారు తెరువబడిన మనస్సుతో, తెరువబడిన – బైబిలుతో ఉండాలని నా ప్రార్థనయై ఉంది. ఇది బాప్తిస్మాన్ని గూర్చిన బైబిలు బోధను యథార్థంగా పఠించడానికిని ఆలోచించడానికిని నడిపిస్తుంది.

కొన్ని సంవత్సరాల క్రిందట, బైబిలు గ్రంథాన్ని చదువుతూ కొన్ని ప్రశ్నలను ఎదుర్కొంటున్న ఒక స్త్రీని నేను దర్శించడం జరిగింది. ఆమె బాప్తిస్మాన్ని గూర్చి అడిగింది, పాపక్షమాపణ నిమిత్తము

మనం బాప్తిస్మం పొందాలని నేను చెప్పాను. ఆమె నన్ను నమ్మనప్పుడు, అపో. 2:38ని చదువుమని నేను ఆమెనడిగాను. ఆలాటి లేఖన భాగం బైబిల్లో ఎక్కడా లేదని ఆమె అన్నది. ఆమె వద్దనున్న బైబిలు నేను అందుకొని తెరిచాను. అపో. 2:38 కన్పించలేదు – అక్షరార్థంగా ఆమె దానిని బైబిల్లోనుండి కత్తిరించివేసింది!

మత సంబంధమైన గుంపులన్నీ బాప్తిస్మం పాపక్షమాపణకొరకు అవసరం అనే విషయాన్ని కాదంటాయి. కొందరు బాప్తిస్మమే ఇవ్వరు. ఎక్కువైన ప్రొటెస్టాంట్ గ్రూపులు బాప్తిస్మాన్ని జరిగిస్తున్నా, దానిమీద అంత ప్రాముఖ్యతను వారు చూపరు. బాప్తిస్మాన్ని గూర్చి బైబిల్లో ఎంతో చెప్పబడియుండగా, ఆ గుంపులవారు దానికి ఎందుకు ప్రాముఖ్యత నివ్వరో వారిని గూర్చి ఎరిగినవారు ఆశ్చర్యపోతూ ఉంటారు. ఈలాగున, మన పరిశీలన ప్రారంభిస్తుండగా, ''బాప్తిస్మ మిచ్చు,'' ''బాప్తిస్మము'' అనే పదాలను మొదటిగా పరీక్షించుదాం. లేఖనాల్లో ఈ మాటలకు ఏమి ప్రాముఖ్యత యివ్వబడింది?

## బైబిల్లో ''బాప్తిస్మం'' అను పదం

బాప్తిస్మము పాత నిబంధన యొక్క భావన కాదు. అది మోషే ధర్మశాస్త్రంలో బోధింప బడలేదు లేదా చరిత్ర కాలంలో అది ప్రస్తావించబడలేదు. బాప్తిస్మమును గూర్చిన బోధ క్రొత్త నిబంధన వచ్చేవరకు కన్పించదు. బాప్తిస్మాన్ని పరిచయం చేయడానికి దేవుడు బాప్తిస్మమిచ్చు యోహానును వాడుకున్నాడు.

''బాప్తిస్మమిచ్చు'' మరియు ''బాప్తిస్మము'' అనే పదాలు, గ్రీకు మాటల యొక్క తెలుగు రూపాలు. *Baptizo* అనే క్రియావాచకం డెబ్బై తొమ్మిది సార్లు కన్పిస్తుంది, *baptisma* అనే నామవాచకం ఇరవై రెండు సార్లు కన్పిస్తుంది. అంటే మొత్తం మీద 101సార్లు కన్పిస్తుంది. *Baptistes* అనే పదం బాప్తిస్మమిచ్చువాడుగా యోహానును సూచిస్తూ పద్నాలుగు సార్లు వినియోగింపబడింది. ''బాప్తిస్మమిచ్చు యోహాను'' అని యోహాను తగిన విధంగా పిలువబడ్డాడు. అతడు ''బాప్టిస్టు'' కాడు. *Baptistes* అనే పదాన్ని బట్టి అతడు ''నీట ముంచువాడు.''

బాప్తిస్మాన్ని గూర్చి క్రొత్త నిబంధన ఏడు వేర్వేరు సందర్భాలలో మాట్లాడుతుంది:

1. మేఘములలోను సముద్రములలోను ఇశ్రాయేలీయుల బాప్తిస్మము – ఒకే సారి (1 కొరింథీ. 10:1, 2)

2. అగ్నిలో బాప్తిస్మము (మత్తయి 3:11; లూకా 3:16) – రెండు సార్లు

3. ప్రభువు సహించిన శ్రమల బాప్తిస్మము (మార్కు 10:38, 39) – ఏడు సార్లు

4. పరిశుద్ధాత్మలో బాప్తిస్మము (మత్తయి 3:11) – ఆరు సార్లు. (సువార్తలో ఉన్న సమాంతరపు ప్రతిపాదనలవలనను [మార్కు 1:8; లూకా 3:16; యోహాను 1:33] ప్రభువు యొక్క ప్రతిపాదనల కొటేషన్స్‌వలనను [అపో. 1:5; 11:16] ఈ సంఖ్యను మూడింటికి తగ్గించవచ్చు.)

5. యోహాను యిచ్చిన నీటి బాప్తిస్మము (మార్కు 1:4, 5) – ముప్పై తొమ్మిది సార్లు. ఈ సంఖ్యను కూడా పదింటికి తగ్గించవచ్చు. ఎందుకంటె ప్రభువైన యేసుకు యోహాను బాప్తిస్మమిచ్చిన ఆరు రెఫరెన్సులతో కలిపి, సువార్త రచనలలో ఒకే విషయం తిరిగి చెప్పడాన్ని బట్టి సంఖ్య పెరిగింది.

6. తన భూ పరిచర్య కాలంలో నీటి బాప్తిస్మాన్ని గూర్చి ప్రభువు ఉపదేశించడం ఆయన శిష్యులు బాప్తిస్మమివ్వడం (యోహాను 3:22, 26; 4:1, 2) – నాలుగు సార్లు (యోహాను ఏ ఉద్దేశంతో యిస్తున్నాడో ఈ బాప్తిస్మం కూడా అదే ఉద్దేశము కొరకై ఉండవచ్చు [మార్కు 1:4; లూకా 3:3], అటు యోహానుకు గాని, యిటు ప్రభువునకు గాని శిష్యులై ఉండగోరినవారికి యివ్వబడింది).

7. క్రొత్త నిబంధనకు సంబంధించిన నీటి బాప్తిస్మం బోధించబడింది (మత్తయి 28:19) – ముప్పై నాలుగు సార్లు.

''పరిశుద్ధాత్మ బాప్తిస్మం'' క్రైస్తవులకందరికి చెప్పేవారు అలాటి పదజాలం బైబిల్లో ఉపయోగించబడలేదంటే ఆశ్చర్యపడవచ్చు. ''పరిశుద్ధాత్మ బాప్తిస్మము'' అనిగాని ''నీటి బాప్తిస్మ'' మనిగాని బైబిలు చెప్పదు, అయితే బాప్తిస్మము పరిశుద్ధాత్మ ''లో'' లేక ''తో'' అని (మత్తయి 3:11), మరియు బాప్తిస్మము ''యొర్దాను నదిలో'' (మత్తయి 3:6) అని సూచిస్తోంది. యేసు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిస్తాడని యోహాను చెప్పాడు. ఆత్మ బాప్తిస్మమియ్యలేదు – అయితే ప్రజలు ఎవరితో ఎవరియందు పొందుతారో ఆయన పరిశుద్ధాత్మ (బాప్తిస్మమిచ్చినవాడు ప్రభువైన యేసు).

**ఆ పదాలను పోల్చడం**

ఈ క్రింది పోలికలన్నీ New American Standard Bible updated edition తర్జుమా చేసిన దానిమీద ఆధారపడ్డాయి.

''బాప్తిస్మమిచ్చు'' మరియు ''బాప్తిస్మము'' డెబ్బై ఏడు సార్లు క్రొత్త నిబంధనలో కన్పిస్తాయి. అవి నీటి బాప్తిస్మాన్ని సూచిస్తున్నప్పుడు బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యత సూచింపబడింది. ఏదియెలాగున్నా, ఎన్ని సార్లు అవి ప్రయోగించబడ్డాయనేది దేవునితో మనకున్న బాంధవ్యాన్ని బాప్తిస్మం యొక్క సంబంధం తప్పక చూపనక్కర లేదు. ఎక్కువ సార్లు ప్రయోగించడం ప్రాముఖ్యతను సూచిస్తుందేగాని యింక దేనినీ సూచించదు. ముఖ్యమైన విషయమేమంటే, అన్ని లేఖన భాగాలలో ఏదియు ముందుగా రక్షింపబడినవారికి బాప్తిస్మం యివ్వబడిందని సూచింపదు. ''పాపక్షమాపణ'' మరియు ''రక్షింపబడెను'' అనేవి బాప్తిస్మం తరువాతనే గాని – బాప్తిస్మానికి ముందు ఎక్కడ కన్పించవు (మార్కు 1:4; 16:16; లూకా 3:3; అపొ. 2:38; 22:16; కొలస్సీ. 2:12, 13; 1 పేతురు 3:21).

''ఒప్పుకొను'' (Gk.: *homologeo*) అనేది ఇరవైయ్యారు సార్లు, మరియు ''ఒప్పుదల'' (Gk.: *homologia*) అనేది ఆరు సార్లు కన్పిస్తాయి. దేవునితో సంగతులు సరిపడడాన్ని సూచించడానికి ఒప్పుకొనడం అనే ఈ పద రూపాలు అంతగా అయితే, ఏడు సార్లు ఉపయోగింప బడ్డాయి.

''మారుమనస్సు పొందు'' (Gk.: *metanoeo*) ముప్పై నాలుగుసార్లు, మరియు ''మారుమనస్సు'' (Gk.: *metanoia*) ఇరవైరెండు సార్లు ఉపయోగింపబడింది. ఈ పద రూపాలు పాత నిబంధన క్రిందనున్న యూదులను సూచించడానికి తొమ్మిది సార్లును, యోహాను బాప్తిస్మము కోరినట్టు ఏడు సార్లును, రాజ్యము సమీపంగా ఉన్నందున అవసరమైనట్టు నాలుగు సార్లును, ఇంతకు ముందే క్రైస్తవులైనవారు దేవునితో సరిపడాలనే మెట్లుగా పదిహేను సార్లును, నశించినవారి

(క్రైస్తవేతరులు) ప్రత్యుత్తరంగా ఇరవై ఒక్క సార్లును కనబడతాయి.

''నమ్మి'' (Gk.: క్రియ: *pisteuo*) 240 సార్లును, మరియు ''విశ్వాసము'' (Gk.: నామవాచకం: *pistis*) 243 సార్లును వాడబడ్డాయి. ఇవి బైబిల్లో కీలక పదాలై ఉన్నాయి: దేవునియందు, ప్రభువైన యేసునందు, దేవుని కార్యములందు, ఆయన వాక్యమందు విశ్వసించడంపై క్రైస్తవ్యం ఆధారపడియుంది. ''విశ్వాసం'' (Gk.: *pistis*) మరియు ''నమ్మి'' (Gk.: *pisteuo*) అనేవి రెండు వ్యత్యాసమైన భావనలు లేక తలంపులు కావు. వాటి మధ్యనున్న ఒకే వ్యత్యాసమేమంటే, ''నమ్మి'' అనేది క్రియ (కార్యాన్ని సూచించేది), ''విశ్వాసము'' అనేది నమ్మినవాని హృదయమన్నదేదో దానిని సూచించే నామవాచకం. చార్టు నెం. 1 చూడు.

**చార్టు - 1**

| | |
|---|---|
| ''బాప్తిస్మమిచ్చు'' ''బాప్తిస్మము'' } | 77 సార్లు |
| ''ఒప్పుకొను'' ''ఒప్పుదల'' } | 32 సార్లు |
| ''మారుమనస్సు పొందు'' ''మారుమనస్సు'' } | 56 సార్లు |
| ''నమ్మి'' ''విశ్వాసము'' } | 483 సార్లు |

**వాటి చర్చనీయాంశాలతో పదాలు**

''నమ్మి'' అనే పదం యితర బైబిలు భావనలతో ఈ క్రింద చూపింపబడినన్ని సార్లు వస్తుంది: రక్షణ – ఆరు సార్లు, నిత్యజీవము – ఏడు సార్లు, క్రొత్త జన్మ – రెండు సార్లు, నీతిని పొందడం – మూడు సార్లు, నీతిమంతులుగా తీర్చబడడం – ఒకసారి, మరియు పాపక్షమాపణ ఒకసారి.

''విశ్వాసము'' అనేది యితర బైబిలు భావనలతో ఈ క్రింద చూపించబడినన్ని సార్లు ప్రస్తావింపబడింది: నీతి – ఏడు, నీతిని పొందుట – ఎనిమిది,[2] రక్షణ – రెండు, మరియు క్షమాపణ – ఒకటి.

ప్రభువైన యేసునందు విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకొనడం అనేవి రక్షణకును, పాపక్షమాపణకును ముందు అవసరతలుగా దేవుడు కోరుతున్నట్టు దాదాపుగా క్రీస్తునందు విశ్వాసముంచే వారందరు నమ్ముతారు. ఈ దీవెనలు పొందడానికి సంబంధించి బైబిల్లో అవి ప్రస్తావింపబడిన త్వరితగతి మీద ఆధారపడి యివి అవసరమని అంగీకరించబడింది. (చార్టు నెం. 2ను చూడు.) మారుమనస్సు, ఒప్పుకొనడం అనేవాటికంటెను, క్రైస్తవేతరుల రక్షణ మరియు పాపక్షమాపణలతో బాప్తిస్మము ఎక్కువగా జతచేయబడినట్టు అనేకులు గ్రహించరు. అది ''నమ్ము'' లేక ''విశ్వాసము'' అనేవి ఎన్ని సార్లో దాదాపు అది అన్ని సార్లు ఉపయోగింపబడింది.

# చార్టు - 2

| పదాలు (పద రూపాలు చేర్చి) | చర్చనీయాంశాలు: రక్షణ | పాపక్షమాపణ | నూతన జీవము | నిత్యజీవము | నీతిమంతులుగా తీర్చబడుట |
|---|---|---|---|---|---|
| ''ఒప్పుకొను'' | 2 | 0 | 0 | 0 | 0 |
| ''మారుమనస్సు'' | 0 | 3 | 0 | 0 | 0 |
| ''నమ్ము'' | 6 | 1 | 2 | 7 | 4 |
| ''విశ్వాసముంచు'' | 2 | 1 | 0 | 0 | 15 |
| ''బాప్తిస్మం పొందు'' | 2 | 3 | 2 | 0 | 0 |

''ఒప్పుకొను'' అనేది రెండే సార్లు వినియోగింపబడింది, ఈ రెండు సార్లు కూడా క్రైస్తవేతరులు రక్షణ పొందడానికి కావలసినట్టుగా చెప్పబడింది:

> అదేమనగా – **యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని,** దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, **రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును** (రోమా 10:9, 10; నొక్కి పలకడం నాది).

తిమోతి యొక్క ''మంచి ఒప్పుకోలు'' తాను క్రైస్తవుడుగా మారేటప్పుడు అతడు చేసినదై యుండవచ్చు (1 తిమోతి 6:12). యోహాను బాప్తిస్మాన్ని కోరివచ్చినవారు తమ పాపాలను ఒప్పుకొంటూ వచ్చారు (మత్తయి 3:6; మార్కు 1:5). మనుష్యుల యెదుట తనను ఒప్పుకొను వానిని ఆయన తన తండ్రి యెదుట ఒప్పుకొందునని తెలియజేశాడు (మత్తయి 10:32; లూకా 12:8). ఆరంభంలో ఒకడు క్రైస్తవుడైనప్పుడు చేసే ఒప్పుకోలనేది ప్రభువు యొక్క భావమైయుండవచ్చు. హింసాకాండ జరుగుతున్నప్పుడు యేసునందలి విశ్వాసాన్ని తెలిపే ప్రతిపాదనలు కూడా యిందులో చేర్చబడి యుండవచ్చు.[3] క్షమింపబడినట్లు క్రైస్తవుడు తన పాపములను ఒప్పుకొనడం అవసరమని అపొస్తలుడైన యోహాను ప్రస్తావించాడు (1 యోహాను 1:9).

ప్రభువైన యేసు మరణంచేత క్రొత్త నిబంధన ప్రతిష్ఠించబడిన తరువాత, పాపక్షమాపణ కొరకు ''మారుమనస్సు'' అవసరమైనట్టు ముమ్మారు ప్రస్తావించబడింది:

> (యేసు) వారితో ఈలాగు చెప్పెను – యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయనపేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది (లూకా 24:47).

> పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు

క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు (అపో. 2:38).

... మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సునొంది తిరుగుడి (అపో. 3:20).

క్రొత్త జన్మ, రక్షణ, నీతి లేక నీతిమంతులుగా తీర్చబడడం అనేవాటి జతలో మారుమనస్సు ఎన్నడు చర్చింపబడలేదు. బాప్తిస్మం యొక్క జతలోను (మత్తయి 3:8; లూకా 3:8) మరియు కొన్ని సార్లు పాపక్షమాపణ కొరకును (మత్తయి 3:11; మార్కు 1:4; లూకా 3:3; అపో. 13:24; 19:4) యోహానుచే అది కోరబడింది. దేవుని రాజ్యము సమీపించినది గనుక మారుమనస్సు పొందవలెనని యోహానును, యేసును ప్రకటించారు (మత్తయి ; 3:2; 4:17; మార్కు 1:15). ప్రభువైన యేసుచే మొదటిగా పంపబడినప్పుడు అపొస్తలులు మారుమనస్సును ప్రకటించారు (మార్కు 6:12). ''మారుమనస్సు పొందుటకై నేను పాపులను పిలువవచ్చితిని'' అని ప్రభువు అన్నారు (లూకా 5:32) మరియు మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకం ఆనందించాలని ఆయన తెలిపాడు (లూకా 15:7). మారుమనస్సు పొందునట్లు పౌలు జనులను ప్రోత్సాహించాడు (అపో. 17:30; 20:21; 26:20). మారుమనస్సు దేవునిచే కోరబడినట్టు ప్రస్తావించబడింది (అపో. 5:31; 11:18; రోమా 2:4; హెబ్రీ. 6:1; 2 పేతురు 3:9) క్రొత్త నిబంధన క్రింద ఉన్నవారిచే. క్రైస్తవులుగా మారేవారికి అవసరమైనది కోరబడినట్టును అది ప్రస్తావించబడింది (లూకా 17:4; అపో. 8:22; 2 కొరింథీ. 7:9, 10; హెబ్రీ. 6:6; ప్రకటన 2:5, 16, 21, 22; 3:3, 19).

రక్షింపబడాలంటే సువార్తయైన వాక్యమును విశ్వసించాలని ప్రభువు తెలిపాడు (లూకా 8:12; మార్కు 16:16). రక్షింపబడాలంటే మనం విశ్వసించాలని నాలుగు సార్లు చూస్తాం (అపో. 16:31; రోమా 1:16; 10:9; 1 కొరింథీ. 1:21). విశ్వసించడంతో తిరిగి జన్మించడమనేది రెండు సందర్భాలలో ప్రస్తావించబడింది (యోహాను 1:12, 13; 1 యోహాను 5:1). నిత్యజీవము విశ్వాసంతో ఏడు సార్లు కలిసియుంది (యోహాను 3:15, 16, 36; 6:47; 11:26; 20:31; 1 తిమోతి 1:16). పాపక్షమాపణ పొందాలంటే అవసరమైనదేదో చెప్పుటకు ''విశ్వాసము'' అనేది ఉపయోగింపబడింది (అపో. 10:43) – నాలుగు సార్లు అది *dikaios* అనే గ్రీకు రూపంతో జతచేయబడింది. అది ''నీతిమంతుడిగా తీర్చబడు,'' లేక ''... నుండి విడుదల,'' ''నీతి'' అని తర్జుమా చేయబడింది (అపో. 13:39; రోమా 10:4, 10; గలతీ. 2:16).

రక్షింపబడడానికి విశ్వాసం అవసరమని రెండు సార్లు ప్రస్తావించబడింది (ఎఫెసీ. 2:8; 1 పేతురు 1:9), మరియు హృదయం శుద్ధీకరింపబడడాన్ని గూర్చి మనం ఒక్కసారి చదువుతాం (అపో. 15:9). నీతి లేక నీతిమంతులుగా తీర్చబడడం (అనే రెండు పదాలు *dikaios* లేక దాని గ్రీకు పద రూపాలనుండి తర్జుమా చేయబడ్డాయి) అనేవి విశ్వాసంతో పదిహేను సార్లు కలిసియున్నాయి (రోమా 3:22, 26, 28, 30; 4:5, 13–16; 5:1; 9:30; గలతీ. 2:16; 3:8, 24; ఫిలిప్పీ. 3:9; హెబ్రీ. 11:7; యాకోబు 2:24). మరియు హబక్కూకు 2:4నుండి కోట్ చేయబడినట్టు క్రొత్త నిబంధనలో మూడు సార్లు కన్పిస్తుంది.

బాప్తిస్మము రక్షణతో రెండు లేఖన భాగాలతో కలిసి ఉంటుంది (మార్కు 16:16; 1పేతురు 3:21), పాపక్షమాపణ, పాపములనుండి శుద్ధీకరింపబడడంతో మూడు సార్లు (అపొ. 2:38; 22:16; కొలస్సీ. 2:12, 13; ఎఫెసీ. 5:26 కూడా చూడు), మరియు నూతన జీవంతో రెండు సార్లు (రోమా 6:4; కొలస్సీ. 2:12, 13) కలసియుంటుంది. పైగా, నీటిని బాప్తిస్మానికి సాదృశ్యంగా ప్రభువు ఉపయోగించి, క్రొత్త జన్మతో ఆయన జతచేశాడు (యోహాను 3:3–5; తీతు 3:5 కూడా చూడు).

స్పష్టంగా, రక్షణ, క్షమాపణ, నూతన జీవము అనేవాటితో ఒప్పుకొనడం, మారుమనస్సు అనేవాటికంటే బాప్తిస్మమనేది తరచుగా కన్పిస్తుంది. అందువలన, రక్షణకు ఒప్పుకొనడం, మారుమనస్సు అవసరం అనేవారు బాప్తిస్మం కూడా అవసరమని చూడగలగాలి. ''నమ్ముట'' లేక ''విశ్వాసము'' అనేవాటికంటె ''బాప్తిస్మమిచ్చు'' అనే పద రూపాలు ''క్షమాపణ'' ''నూతన జీవము'' అనే పదాలతో ఎక్కువ తరచుగా కలిసియుంటాయి.

**పదాలు కలిసి కన్పించడం**

కోరబడిన పలువిధములగు ప్రత్యుత్తరాలు కలిసి ప్రస్తావింపబడడం. ఒక సందర్భంలో యోహాను బాప్తిస్మంతో జత చేయబడి ''ఒప్పుకొనవలెనని'' చెప్పబడింది (మార్కు 1:5). ఒప్పుకొనుటను పౌలు ''విశ్వాసంతో'' రెండు సార్లు ఉపయోగించాడు (రోమా 10:9, 10). క్రొత్త నిబంధన బాప్తిస్మానికి సంబంధించి గట్టి చేతి ప్రతుల బలములేని (అపొ. 8:37) ఫిలిప్పు ''ఒప్పుకోమన్నట్టు'' ప్రస్తావించబడింది. ''ఒప్పుకొనడం'' ''మారుమనస్సుతో'' కన్పించదు.

''మారుమనస్సు'' ఒకసారి ''నమ్మికతో'' (మార్కు 1:15), ఒకసారి ''విశ్వాసం''తో (అపొ. 20:21), యోహాను ''బాప్తిస్మము'' యొక్క చేరికలో నాలుగు సార్లు (మార్కు 1:4; లూకా 3:3; అపొ. 13:24; 19:4), మరియు క్రొత్త నిబంధన బాప్తిస్మమునకు సంబంధించి ఒకసారి (అపొ. 2:38) కన్పిస్తుంది.

క్రీస్తు రాకను ఎదురు చూచునట్లు యోహాను ''బాప్తిస్మం'' యొక్క చేరికలో ''నమ్మి'' అనే పదం ఒక్కసారి కన్పిస్తుంది (అపొ. 19:4). క్రొత్త నిబంధన బాప్తిస్మమునకు సంబంధించి నేరైన ప్రతిపాదనలలో అది కూడా నాలుగు సార్లు కన్పిస్తుంది (మార్కు 16:16; అపొ. 8:12, 13; 18:8). (గుప్తమైన రూపంలో అది రెండు సార్లు కన్పిస్తుంది [అపొ. 2:38, 44; 16:33, 34.]) అయితే, ప్రశ్నింపబడే చేతి ప్రతుల బలంలో లేక ఆధారంతో అది యింకోసారి కన్పిస్తుంది (అపొ. 8:37) ''విశ్వాసము'' బాప్తిస్మంతో రెండు సార్లు కన్పిస్తుంది (గలతీ. 3:26, 27; కొలస్సీ. 2:12).

పైన చెప్పబడినట్లు బైబిలు పదాలు పోలికవలన ''నమ్మకము,'' ''విశ్వాసము'' అనేవి బహు తరచుగా బాప్తిస్మంతోపాటు కన్పిస్తాయి. మారుమనస్సు ఒప్పుకొనడంతో తక్కువగా కన్పిస్తుంది.

## సంగ్రహం

''బాప్తిస్మమనే'' పదం క్రొత్త నిబంధనలో తరచుగా కన్పించడమే గాక, బాప్తిస్మమనే భావన దేవునిలో ఉద్భవించి, ప్రభువైన యేసు ద్వారా బోధింపబడింది.

బాప్తిస్మమనేది క్రొత్త నిబంధన యొక్క చిన్న అంశంకంటె ఎక్కువైనదని సాధారణంగా అంగీకరించే ఏ యితరమైన అవసరతకంటెను ఎక్కువ పర్యాయములు అది ప్రస్తావించబడింది. క్రొత్త నిబంధనను క్లుప్తంగా చదివినా, బాప్తిస్మం ప్రభువుచేత బోధింపబడినదై మాటి మాటికి అది కన్పిస్తుంది.

---

## బాప్తిస్మమందు ఆత్మ సంబంధమైన ఐక్యం

బాప్తిస్మం రక్షణకు సంబంధించింది. ఆ కార్యాన్ని జరిగించడానికి బుద్ధి పుట్టించిన విశ్వాసాన్ని బట్టి ఫలము పొందే విశ్వాస కార్యమిది (అపొ. 2:38; కొలస్సీ. 2:12). బాప్తిస్మం చట్టబద్ధంగా చెల్లాలంటే, భౌతికమైన ఆ కార్యానికి తనను లోబరచుకొనే వ్యక్తి ఆత్మ సంబంధంగా అందులో మునిగియుండాలి. గత పాపాలు అక్కడ క్షమింపబడుతున్నాయని అతడు గ్రహించాలి. ఈ సమాధి, పునరుత్థానాలు గత జీవితాన్ని అంతం చేస్తున్నాయని అతడు గ్రహింపు కలిగియుండాలి. ప్రభువైన యేసుతో అతడు ఒక నూతన బాంధవ్యంలో ప్రవేశిస్తున్నాడనీ, ఆయన ఆధిపత్యాన్ని తాను అంగీకరిస్తున్నాడనీ, అతడు గ్రహించాలి. తన మరణము, సమాధి, పునరుత్థానాలలో యితరులు ఆయనకు ఏమి చేశారో, వాటివలన క్రీస్తు మరణం మనకు పాపక్షమాపణ తెచ్చింది గదా. అదే విధంగా, బాప్తిస్మమందు మనలను పాతిపెట్టి లేపడం అనే యితరులు చేసిన కార్యాన్ని బట్టి మనకు రక్షణ తేబడింది. శరీరంగా మనకు ఆ కార్యము జరుగుతూ ఉండగా, మన హృదయాలు ఆత్మ సంబంధంగా అందులో లీనమై, మన పాపాలు కడిగి వేయబడేలా క్రీస్తు రక్తమందు మనం నమ్మికయుంచాలి (రోమా 3:25).

# ''బాప్తిస్మమొక్కటే''

''బాప్తిస్మమొక్కటే''యని పౌలు వ్రాశాడు (ఎఫెసీ. 4:5). సహజంగా ఆలోచింపబడే – పరిశుద్ధాత్మ బాప్తిస్మము నీటి బాప్తిస్మము – అనే రెండింటిలో ''బాప్తిస్మమొక్కటే'' అనేదాన్ని తేల్చుకోవాలి. ఈ రెండు బాప్తిస్మాలను మనం పోల్చి చూడడంవలన, పౌలు ఎఫెసీయులకు పత్రిక వ్రాసే సమయానికి ''ఒక్కటే బాప్తిస్మంగా'' ఏది నిలిచి అమలులో ఉందో – మరియు సమస్త జనములలోను శతాబ్దాలన్నిటిలోను ఏది కొనసాగుతుందో మనం తీర్మానించగలం. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులే ఈ తీర్మానానికి వచ్చేలా సహాయపడతాయి:

1. **పరిశుద్ధాత్మతో బాప్తిస్మాన్ని యిచ్చిందెవరు, నీటి బాప్తిస్మాన్ని యిచ్చే దెవరు?**

తన వెనుక వచ్చువాడు – అంటే ప్రభువైన క్రీస్తు – పరిశుద్ధాత్మతో బాప్తిస్మమిస్తాడని యోహాను తెలిపాడు (మత్తయి 3:11). సమస్త జనులను శిష్యులనుగా చేస్తూ వారికి బాప్తిస్మమియ్యుడని క్రీస్తు ప్రభువు తన శిష్యులకు ఆజ్ఞాపించాడు (మత్తయి 28:19). నీటిలో బాప్తిస్మమివ్వబడింది మనుష్యునిచే యివ్వబడింది, ఎందుకంటె నరమాత్రుడు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమియ్యనేరడు. పైగా, ప్రభువైన యేసు నీటి బాప్తస్మం యివ్వలేదు (యోహాను 4:2); క్రీస్తు ప్రభువు యిచ్చిన బాప్తిస్మమేదైనా ఉంటే – అది పరిశుద్ధాత్మ బాప్తిస్మమే.

2. **పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందవలసినవారెవరు, నీటి బాప్తిస్మం పొందవలసిన వారెవరు?**

పరిశుద్ధాత్మ బాప్తిస్మము కేవలం అపొస్తలులకు మాత్రమే వాగ్దానం చేయబడింది. అపొ. 1:2–5లోని సర్వనామాలను ఆలోచించడంలో ప్రభువైన యేసు మాట్లాడుతుంది అపొస్తలులను గూర్చియేనన్నట్టు స్పష్టంగా కన్పిస్తుంది. యేసు ఆజ్ఞాపించినది ''అపొస్తలులకే'' (2 వ.). ''వారికి'' ఆయన తన్ను తాను సజీవునిగా కనుపరచుకున్నాడు, ఆయన ''వారికి'' నలువది దినములవరకు కనబడ్డాడు (3 వ.). ''వారు'' కూడి వచ్చియుండగా ''వారికి'' – అపొస్తలులకు – తన తండ్రి వాగ్దానం కొరకు కనిపెట్టియుండుడని ఆయన తెలిపాడు (4 వ.). ''కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందుదురనెను'' (5 వ.).

ముందు, ప్రభురాత్రి భోజన సమయాన (యోహాను 13:2, 4), ప్రభువైన యేసు తన అపొస్తలులతో అంతరంగికంగా మాట్లాడాడు (మత్తయి 26:20; లూకా 22:14). వారికి పరిశుద్ధాత్మ యివ్వబడునని ఆయన వాగ్దానం చేశాడు. ఆ ఆత్మ వారికి సమస్తాన్ని బోధిస్తాడు, ప్రభువు వారితో చెప్పినదంతయు పరిశుద్ధాత్మ వారికి జ్ఞాపకం చేస్తాడు, సర్వ సత్యంలోనికి వారిని నడిపిస్తాడు (యోహాను 14:25, 26; 15:26; 16:12, 13).

పెంతెకొస్తు దినమున పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందినవారు అపొస్తలులే. అపొ. 1:26లో చివరిగా ప్రస్తావింపబడినవారు వారే. అందును బట్టి అపొ. 2:1లో ''వారు'' అనబడినవారు కూడ అపొస్తలులే. ప్రజల యెదుట లేచి నిలిచినవారు కూడా అపొస్తలులే (అపొ. 2:14). తాము ఏమి చేయాలో జన సమూహం అడిగింది అపొస్తలులనే (అపొ. 2:6, 37).

పరిశుద్ధాత్మ బాప్తిస్మం అపొస్తలులకు మాత్రమే అయినా, అన్యజనులలోనుండి తొలిగా క్రైస్తవులైనవారికి పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందడం అనేదానిలో దేవుడు మినహాయింపు చేశాడు.

దీని ద్వారా – దేవుడు అన్యజనులను సహితం అంగీకరించాడని – వారు రెండవ తరగతి క్రైస్తవులు ఏ మాత్రమూ కారని, యూదులలోనుండి వచ్చిన క్రైస్తవులతో వారు సమాన అంతస్థుగలవారని సూచింపబడింది (అపొ. 11:15–17). అపొస్తలులును, కొర్నేలీయు అతని కుటుంబమును మరియు స్నేహితులును మాత్రమే పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందినట్టు లేఖనాల్లో దాఖలు చేయబడింది. ''నేను ఏ మాత్రపువాడను కాకపోయినను మిక్కిలి శ్రేష్ఠులైన యీ అపొస్తలులకంటె నేను ఏ విషయములోను తక్కువవాడను కాను'' అని పౌలు అన్నాడు గనుక పౌలు కూడా పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందాడని మనం ఊహించవచ్చు (2 కొరింథీ. 12:11).

నీటి బాప్తిస్మమైతే సమస్త జనులకు, సర్వసృష్టికి (మత్తయి 28:19; మార్కు 16:15, 16), సువార్త ఎక్కడ ప్రకటింపబడినా, జనులు అక్కడ నీటి బాప్తిస్మాన్ని పొందారు (అపొ. 2:41; 8:12, 38, 39; 9:18; 10:47, 48; 16:15, 33; 19:5). కాని పరిశుద్ధాత్మతో బాప్తిస్మం కాదు. పేతురు రచనలును (1 పేతురు 3:21)మరియు పౌలు పత్రికలును – క్రైస్తవులందరు నీటి బాప్తిస్మము పొందినట్టు సూచిస్తున్నాయి (రోమా 6:3, 4; 1 కొరింథీ. 1:13; గలతీ. 3:27; కొలస్సీ. 2:12).

3. **పరిశుద్ధాత్మతో బాప్తిస్మం ఎలా యివ్వబడుతుంది, నీటి బాప్తిస్మం ఎలా యివ్వబడుతుంది?**

పరిశుద్ధాత్మ బాప్తిస్మం ప్రభువువలన యివ్వబడుతుంది. ఆయన అపొస్తలుల మీదను, అన్యజనులలోనుండి తొలిగా మార్పు పొందిన వారిమీదను పరిశుద్ధాత్మను కుమ్మరించాడు (అపొ. 2:4, 17; 10:45). నీటి బాప్తిస్మము మానవ హస్తాలతో జరుగుతుంది. మనుష్యులను నీటిలోనికి మునుగునట్టు ముంచి పైకి లేపబడతారు (అపొ. 8:38, 39; రోమా 6:4; కొలస్సీ. 2:12).

4. **పరిశుద్ధాత్మ బాప్తిస్మమును, నీటి బాప్తిస్మమును ఎవరి పేరట యివ్వబడతాయి?**

తండ్రి తన నామమున అంటే ప్రభువైన యేసు నామమున పరిశుద్ధాత్మను పంపుతాడని, అంటే క్రీస్తు అధికారంలో పంపుతాడని ప్రభువు చెప్పాడు (యోహాను 14:26). ''తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామమున'' బాప్తిస్మము యియ్యవలసినదిగా ప్రభువైన యేసు తన అనుచరులకు (శిష్యులకు) ఆజ్ఞాపించాడు (మత్తయి 28:19). అలా చేయడంవలన నీటి బాప్తిస్మాన్ని యేసు నామమున, అంటే ఆయన అధికారాన్ని బట్టి జరిగించారు.

5. **పరిశుద్ధాత్మ బాప్తిస్మం పొందడానికి ఏమి కావాలి, నీటి బాప్తిస్మం పొందడానికి ఏమి కావాలి?**

పరిశుద్ధాత్మతో వారు బాప్తిస్మం పొందక ముందు, అపొస్తలులు యెరూషలేములో వేచి యుండవలసిందిగా ఆదేశించబడ్డారు (అపొ. 1:4, 5). అలా వేచియుండమని కొర్నేలీగాని, లేక అతని కుటుంబము, స్నేహితులుగాని ఆదేశింపబడలేదు. వారి పట్ల ఏ యోగ్యతను కోరకుండగనే దేవుడు ఆత్మను నేరుగా వారి మీదికి పంపాడు.

నీటి బాప్తిస్మం పొందాలంటే మాత్రం, మనం దేవుని వాక్యం వినాలి (అపొ. 8:12; 18:8), యేసునందు విశ్వాసముంచాలి (మార్కు 16:16), మారుమనస్సు పొంది (అపొ. 2:38), యేసునందు తమ విశ్వాసాన్ని ఒప్పుకోవాలి (రోమా 10:9, 10). ఇవన్నీ జరిగించినవారికి, వేచియుండనవసరం ఉండదు (అపొ. 2:41; 8:12, 35–39; 16:33; 22:16; 9:18 చూడు).

**6. ఏ ఆధారంపై బాప్తిస్మాలు పొందడం జరిగింది?**

పరిశుద్ధాత్మ బాప్తిస్మము వాగ్దానం పొందడం జరిగింది (అపో. 1:4, 5). నీటి బాప్తిస్మం ఆజ్ఞకు లోబడడంగా జరిగింది (అపో. 10:48). ఎప్పుడైనా బాప్తిస్మం ఆజ్ఞాపింపబడినా లేక పొందినా, అది ఆజ్ఞ రూపంలో ఉంటే మాత్రం అది నీటి బాప్తిస్మమై ఉండాలి. క్రీస్తు చిత్తానికి లోబడడం మీద నీటి బాప్తిస్మం ఆధారపడి ఉంటుంది. పరిశుద్ధాత్మ బాప్తిస్మమైతే ప్రభువైన క్రీస్తు మీద ఆధారపడి ఉంటుంది. ఆ బాప్తిస్మము ప్రభువు మనకు యివ్వకపోతే, అది మన తప్పుకాదు; కాని అది ఆయన యిష్టం మీద ఆధారపడియుంటుంది. మన కార్యాలు పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని మనకు ప్రసాదించ లేవు.

**7. పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందినవారెవరు, నీటి బాప్తిస్మము పొందినదెవరు?**

పెంతెకొస్తు పండుగ దినాన వాగ్దానం చేయబడిన పరిశుద్ధాత్మను క్రీస్తు ప్రభువు అపొస్తలులకు అనుగ్రహించాడు (అపో. 1:1–8; 1:26–2:6, 14, 37). (తరువాత, అపో. 11:15లో ఈ సందర్భాన్ని ''తొలి ఆరంభం''గా పేర్కొన్నారు.) కొర్నేలీ యింటనున్నవారికి కూడా పరిశుద్ధాత్మతో బాప్తిస్మమిచ్చినట్టు కన్పిస్తుంది (అపో. 11:15–18; 10:24 కూడా చూడు). ఈ రెండు సంఘటనలే బైబిల్లో పరిశుద్ధాత్మ బాప్తిస్మం జరిగినవై ఉన్నాయి.

అన్యజనులు పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందడాన్ని పేతురు తిలకించినప్పుడు, కొంత ప్రాముఖ్యత దానిపై నిలిచియుంటుంది. ''పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను'' అని అతడన్నాడు (అపో. 11:15). నూతనంగా క్రైస్తవులైనవారి మీదికి దిగివస్తున్న ప్రకారమే ఆత్మ వారి మీద కూడ దిగెనని అతడనలేదు. ఆరంభంలో పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదికి ఎలా దిగి వచ్చాడో అలాగే వారి మీదికిని దిగి వచ్చినట్టు అతడు సూచించాడు (అపో. 2:4).

దీనితో ఏకీభవించిన ఫ్రెడెరిక్ డాలే బ్రూనర్ – పేతురు ప్రతిపాదనను గూర్చి యిలా వ్రాశాడు:

> ''మొదట మనమీదికి దిగిన ప్రకారము వారి మీదికిని దిగెను'' (15 వ.) అంటూ కొర్నేలీ యింటివారిమీదికి పరిశుద్ధాత్మ దిగివచ్చినట్టు అతడు నొక్కి చెప్పాడు. ఈ రిమార్కు ప్రాముఖ్యమయ్యింది. ''ఎల్లప్పుడు ప్రతివానితో జరిగినట్టు'' ఆత్మ కొర్నేలీ యింటి మీదికి దిగివచ్చెనని పేతురు చెప్పలేదు. పేతురు అలా చెప్పియున్నట్టయితే, ఆది సంఘంలో కనీసం భాషలు మాట్లాడంతోనైనా లేక పరిశుద్ధాత్మ ఎల్లప్పుడు ఉండినట్టయినా ఊహింపబడి యుండేదే. కాని కైసరయకు పేతురు చూడగలిగిన ఒకే సమాంతరం ''ఆరంభమందు జరిగినదే'' అంటే, పెంతెకొస్తు తరువాత పెంతెకొస్తు యొక్క ప్రత్యక్షతలు కేవలం సాధారణమైనవిగా లేకుండడం మాత్రమేగాక అవి ఎరుకలో లేకుండ పోయి ఉండవచ్చు.[1]

తరువాత, పేతురు ఈ సంఘటనను గూర్చి సూచిస్తూ – ''ఆరంభమందు అన్యజనులు నా నోట సువార్త వాక్యము విని విశ్వసించులాగున మీలో నన్ను దేవుడేర్పరచుకొనెనని మీకు తెలియును. మరియు హృదయములను ఎరిగిన దేవుడు మనకు అనుగ్రహించినట్టుగానే వారికిని పరిశుద్ధాత్మను అనుగ్రహించి, వారినిగూర్చి సాక్ష్యమిచ్చెను'' అని తెలియజేశాడు (అపో. 15:7, 8). అన్యజనులు అంగీకరింపబడాలని యెరూషలేములోని సహోదరులను ఒప్పించడానికిగాను ఆత్మ రాక అన్యజనుల కొరకు జరుగుతూ ఉండెడి సంభవమని పేతురు అనలేదు. కొర్నేలీ యింటివారును

అతని స్నేహితులును పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందిన ఒక్కసారి – సంభవాన్ని సూచించడం అవసరమైనట్టు అతడు కనుగొన్నాడు. ఈ కారణాలను బట్టి, పరిశుద్ధాత్మతో బాప్తిస్మమనేది కొనసాగే సంభవమై యుండక, కేవలం రెండే రెండు సార్లు జరిగిన సంభవాలైయున్నట్టు, అంటే: పెంతెకొస్తు దినమున అపొస్తలులు పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందినప్పుడును, తొలిసారిగా అన్యజనులకు ద్వారము తెరువబడినప్పుడును జరిగినట్టు తీర్మానించాలి. (మూడవ సారి జరిగి ఉంటుందేమో, శ్రేష్ఠులైన ఈ అపొస్తలులకంటె లేశ మాత్రము తక్కువ వాడనుకాను అనడంలో యిది దాగియున్నదేమో; 2 కొరింథీ. 12:11, 12.)

నీటి బాప్తిస్మం సమస్త జనములకు యివ్వబడింది, అపొ. 2:41; 8:12, 13, 38; 9:18; 10:48; 16:15, 33; 18:8; 19:5; 22:16లను చదువు. ఇవన్నీ నీటి బాప్తిస్మం యొక్క సంఘటనలే. బాప్తిస్మం పొందినవారు మనిషిచేత బాప్తిస్మం పొందారు/లేక ఆజ్ఞకు లోబడ్డారు. పత్రికలలో యితర సంఘటనలు కన్పిస్తాయి (రోమా 6:3, 4; 1 కొరింథీ. 1:13–16; గలతీ. 3:27; ఎఫెసీ. 4:5; కొలస్సీ. 2:12; 1 పేతురు 3:21).

8. **పరిశుద్ధాత్మ బాప్తిస్మం యొక్క ఉద్దేశమేమి, నీటి బాప్తిస్మం యొక్క ఉద్దేశమేమి?**

పరిశుద్ధాత్మ బాప్తిస్మం యొక్క ఉద్దేశము – వాక్యాన్ని స్థిరపరచడానికిని (మార్కు 16:20; హెబ్రీ. 2:3, 4), ప్రభువైన యేసు యొక్క మాటలు స్థిరపరచడానికిని (యోహాను 14:26; 16:13), అపొస్తలులకు శక్తిని ప్రసాదించడం (అపొ. 1:8). ప్రభువైన యేసు యొక్క ప్రత్యేకమైన ప్రతినిధులుగా (రాయబారులుగా) అపొస్తలులను సిద్ధపరచడానికి అది అనుగ్రహింపబడింది. విశేషమైన సూచక క్రియలతో వారి పదవిని నిలబెట్టుకొనేలా చేసింది (2 కొరింథీ. 12:12). అన్యజనుల విషయములోనైతే, అన్యజనులు రక్షణ సువార్తను పొంది మొదటి తరగతి క్రైస్తవులవలె యూదులలోనుండి వచ్చిన క్రైస్తవులచే గుర్తింపబడేలా రుజువుపరచడానికి దేవుడు ఈ బాప్తిస్మాన్ని వాడుకొన్నాడు (అపొ. 10:47; 11:17; 15:7, 8).

దేవుడు వారి పాపములను క్షమింపక ముందు (అపొ. 2:38; కొలస్సీ. 2:12, 13), పాపములు కడిగివేయక ముందు (అపొ. 22:16), మరియు పాపములనుండి రక్షించక ముందు (మార్కు 16:16; 1 పేతురు 3:21) పాపులు విశ్వాసం అంగీకరించవలసినది నీటి బాప్తిస్మం.

9. **ఆ రెండు బాప్తిస్మాల వెనువెంట వచ్చిన ఫలితాలేవి?**

పరిశుద్ధాత్మ బాప్తిస్మంవలన అపొస్తలులు అద్భుతాలు జరిగించారు, మరియు దేవుని వాక్యము వారికి నేరుగా యివ్వబడింది (ఎఫెసీ. 3:3–5). అన్యజనులు పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందినందున, వారు రక్షింపబడునట్లు పేతురు వారికి బాప్తిస్మమియ్య నిష్టపడ్డాడు (అపొ. 10:47; మార్కు 16:16 చూడు). అన్యజనులలోనుండి మారినవారు దేవునికి అంగీకారమైనవారుగాను తమతో సహవాసం చేయడానికి పాత్రులుగాను యూదులలోనుండి వచ్చిన క్రైస్తవులను ఒప్పించడానికి అది ఉద్దేశింపబడింది (అపొ. 11:17, 18).

నీటి బాప్తిస్మానికి ఫలితంగా పాపక్షమాపణ (అపొ. 2:38), నూతన జీవము (రోమా 6:4), ఒకే శరీరమైయున్న (1 కొరింథీ. 12:13), క్రీస్తు సంఘములో సభ్యత్వము (ఎఫెసీ. 1:22, 23) అనుగ్రహింపబడుతుంది.

10. **ఆ రెండు బాప్తిస్మాల వెనువెంట వచ్చిన కార్యాలేవి?**

పరిశుద్ధాత్మతో బాప్తిస్మం పొందినవారు అన్య భాషలతో మాట్లాడారు (అపొ. 2:4;

10:45, 46). నీటి బాప్తిస్మం పొందినవారు ఆనందించారు (అపొ. 8:39; 16:33, 34).

రెండు బాప్తిస్మాలను మనం పునరాలోచన చేయడంలో, వాటిలో ఏది కొనసాగుతూ సమస్త జనములకు వర్తిస్తుందో మనం చూడగలుగుతున్నాం. నీటి బాప్తిస్మం అన్ని కాలాలకు సమస్త జనములకైయుండగా, పరిశుద్ధాత్మ బాప్తిస్మం కేవలం పరిమితియైన జనులకు బయలుపరచి స్థిరపరచింది. వారు వాటిని క్రొత్త నిబంధనలో మన కొరకు భద్రపరచారు. అన్యజనులకు సంబంధించిన రికార్డు – అన్యజనులుగా క్రీస్తు ద్వారా రక్షణను పొంది, యూదులలోనుండి వచ్చిన క్రైస్తవులకు సమానమైన అంతస్థులో నిలిచియున్నామని రుజువు చేయడానికి పనికి వస్తుంది.

## సంగ్రహం

పరిశుద్ధాత్మతో బాప్తిస్మము – అపొస్తలులను వారి ఘనమైన పనికి సిద్ధపరచడానికిని, అన్యజనులకు ద్వారము తెరిచియుండడానికిని గల దేవుని ఉద్దేశాన్ని నెరవేర్చింది. ఆ ఉద్దేశాలు నెరవేర్చబడినందున, పరిశుద్ధాత్మతో బాప్తిస్మమనేది దాని పనిని సంపూర్తి చేసినదై అంతమయింది. సమస్త జనములకు నీటి బాప్తిస్మం యింకను అవసరం గనుక క్రీస్తు రక్తం ద్వారా రక్షణను వెదకే వారికందరికొరకు కొనసాగుతోంది.

సూచన

[1]Frederick Dale Bruner, *A Theology of the Holy Spirit: The Pentecostal Experience and the New Testament Witness* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1970), 194.

# శిశు బాప్తిస్మాన్ని గూర్చిన సంగతి ఏమిటి?

శిశువులకు బాప్తిస్మ మియ్యాలని నమ్మేవారు తరచుగా ఈ క్రింద పేర్కొనబడిన ప్రశ్నలను అడుగుతూ ఉంటారు.

### ప్ర: శిశువులందరు పాపంతోనే జన్మించారా?

జ: లేదు. పాప భూయిష్టమైన లోకంలోనికి శిశువులు జన్మించిన మాట వాస్తవమే, కాని దీనిని బట్టి వారు పాపులుగా చేయబడరు. ఒక శిశువు పశువుల శాలలో పుట్టినట్లయితే, అది వానిని ఆవుగా చేయదు. దావీదు కీర్తన. 51లో యిలా వ్రాశాడు: ''నేను పాపములో పుట్టినవాడను పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను'' (5 వ.). ఆ వచనానికి యిది అక్షరార్థమైన తర్జుమా. దావీదు జన్మను ఆవరించియున్న పరిస్థితులను అది తెలుపుతుంది. అయితే అతడు పాపిగా జన్మించాడని అది ప్రస్తావించలేదు. కొంత మంది బైబిలు తర్జుమాదారులు[1] హెబ్రీ లేఖన భాగాన్ని దీన్ని అగౌరవపరచారు మరియు దావీదు పాపిగా జన్మించాడని వ్రాశారు. ఇది దురదృష్టం.

### ప్ర: ఆదాము యొక్క దోషాన్ని ప్రతి వ్యక్తి భరిస్తాడా?

జ: లేదు. మరణము (3:3, 19), గర్భవేదన (3:16), మరియు శపింపబడిన భూమి (3:17) అనేవి పాప ఫలితంగా వచ్చినట్టు ఆదికాండ గ్రంథం చెప్పింది. ఆదాము హవ్వల పాపము యొక్క ఫలితాలను మనం అనుభవిస్తాం, కాని వారి దోషాన్ని మనం స్వతంత్రించుకోము. నైతికంగా యిష్టమైన కోర్కెలను కోరుకోగల సామర్థ్యం మనకుంది. దేవుని వాక్యానికి అనుకూలమైన కోర్కెలను ఏర్పరచుకొనడంలో మనం తప్పిపోయినప్పుడు, పాపముచే దోషభరితులమౌతాం.

### ప్ర: దేవునినుండి వేరుచేయబడినవారుగా శిశువులు జన్మించారా?

జ: లేదు. వారిని గూర్చి ప్రభువైన యేసు యిలా అన్నాడు: ''చిన్న పిల్లలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి; పరలోకరాజ్యము ఈలాటివారిది'' (మత్తయి 19:14).

### ప్ర: పిల్లలు తమ తల్లిదండ్రుల దోషాన్ని భరిస్తారా?

జ: లేదు. ''పాపముచేయువాడే మరణము నొందును; తండ్రియొక్క దోష శిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోష శిక్షను తండ్రిమోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును'' (యెహెజ్కేలు 18:20). ప్రతివాని నీతి లేక దుష్టత్వం వానికి మాత్రమే సొంతమౌతుంది. ప్రతివాని క్రియలమీదనే న్యాయపు తీర్పు ఆధారపడి యుంటుంది. ఒకని నీతిగాని లేక దుష్టత్వం గాని మరియొకనికి ఆరోపింపబడదు.

### ప్ర: అపొస్తలుల కార్యగ్రంథంలోని యింటివారి మార్పుల రికార్డులో శిశువులు చేర్చబడ్డారా?

జ: లేదు. కొన్ని యిండ్లవారు మాత్రమే శిశువులను కలిగియుంటారు. ఇంటివారు ''దేవునికి భయపడ్డారని'' (అపొ. 10:2), ''విశ్వసించారని'' (అపొ. 16:34; 18:8) చెప్పబడింది. లూదియకు భర్తగాని పిల్లలుగాని ఉన్నట్టు చెప్పబడలేదు (అపొ. 16:14, 15 ). ఇంటివారినుండి చిన్నవారు వేరుగా లెక్కింపబడ్డారు (ఆది. 47:24 చూడు). బైబిల్లో శిశువులు బాప్తిస్మం పొందినట్టు ఏ ఉదాహరణ లేదు. దానికి భిన్నంగా, అపొ. 8:12 ప్రకారం బాప్తిస్మం పొందినవారు ''పురుషులు, స్త్రీలు'' మాత్రమే.

### ప్ర: బాప్తిస్మం పొందుటవలన శిశువులు దేవునికి సమర్పించబడవలెనా?

జ: లేదు. వారి నిర్దోషత్వపు స్థితిలో క్రీస్తు ప్రభువు సముఖంలో చిన్న పిల్లలు ''క్షేమంగా'' ఉన్నారు. బాప్తిస్మమందు వారు దేవునికి సమర్పించబడాలని చెప్పేది మానవ పారంపర్యం. ఈలాటి పారంపర్యాల విషయమై క్రైస్తవులు జాగ్రత్తగలవారైయుండాలి (కొలస్సీ. 2:8).

### ప్ర: పాత నిబంధనలో శిశువులు సున్నతి చేయబడినందున, శిశువులు బాప్తిస్మం పొందవద్దా?

జ: లేదు. ఈలాటి ఆలోచన చట్టబద్ధంగా చెల్లేదైతే, సున్నతి పొందని శిశువులవలె (ఆది. 17:14), బాప్తిస్మము పొందని ప్రతి శిశువు, ప్రజలలోనుండకుండ కొట్టివేయబడుతుంది. అందులో బాప్తిస్మము పాపక్షమాపణ నిమిత్తమైయున్నందున (అపొ. 2:38), సున్నతి జరిగించిన పనియే వారి బాప్తిస్మం చేయదు. సున్నతి అబ్రాహామునకును దేవునికిని మధ్యగల నిబంధనకు గురుతు (ఆది. 17:11). బాప్తిస్మం పొందే వారివలన ఏమి కోరబడిందో దానిని శిశువులు చేయలేరు. బాప్తిస్మం పొందినవారికి ముందుగానే సువార్త ప్రకటింపబడవలసి ఉంటుంది. వారు సువార్తను నమ్మవలసి ఉంటుంది (మార్కు 16:15, 16), మారుమనస్సు పొందవలసియుంటుంది (అపొ. 2:38), మరియు నూతన జీవితాన్ని గడపవలసినవారైయున్నారు (రోమా 6:4). అపొస్తలుల కార్య గ్రంథంలో బాప్తిస్మం పొందినవారు – ప్రకటింపబడగా విని వాక్యమును అంగీకరించినవారు, విశ్వసించినవారు, మరియు మారుమనస్సు పొందినవారు (అపొ. 2:41; 8:12; 18:8). శిశువులకు పాపము లేదు మరియు కావలసినవాటిని జరిగించలేనివారు, గనుక వారు బాప్తిస్మం పొందకూడదు.

శిశువుగా బాప్తిస్మం పొందిన ఎవ్వరైనా, అంత చిన్న వయస్సులో క్రైస్తవుడుగా అవడానికి కావలసిన విశ్వాసం అతనికి ఉండ వీలుపడదని అతడు గ్రహించాలి. క్రీస్తు రక్తము మన పాపములను కడిగివేయునన్న విషయం ఒక శిశువు అర్థం చేసికోలేడు (రోమా 3:25); మారుమనస్సు పొందలేడు సరిగదా, ప్రభువైన యేసును సేవించుతూ ఆయనను వెంబడించేలా తన జీవితాన్ని సమర్పించు కొననూ లేడు (యోహాను 12:26). బాప్తిస్మం పొందిన వ్యక్తి క్రీస్తు యొక్క శిష్యుడైయుండడానికి తన్ను అప్పగించుకొన్నవాడై ఉంటాడు (మత్తయి 28:19). అలాటి సమర్పణ చేసికొని వారు ఆ ఉద్దేశంతో తాము క్షమింపబడునట్టును, క్రీస్తు కొరకు నూతనంగా జీవించునట్టును బాప్తిస్మం పొందాలి.

**ప్ర: తమ తల్లిదండ్రుల పాపమును బట్టి పిల్లలు దోషులైయుంటారా?**

జ: లేదు. తమ తల్లిదండ్రుల పాపాన్ని బట్టి పిల్లలు బాధింపబడవచ్చు (నిర్గమ. 20:5) ఏదియెలాగున్నా, దేవుడు ''తన్ను ప్రేమించి తన ఆజ్ఞలననుసరించి నడుచుకొనువారికి ... వేయి తరములవరకు కృప చూపువాడు'' (ద్వితీయో. 7:9బి). వారు తమ పాపమును బట్టి దోషులై ఉంటే, అప్పుడు విధేయులైనవారు నీతిమంతులై ఉంటారు.

---

సూచన

[1]The translation in question is used in the NIV, the New Revised Standard Version, and the New Jerusalem Bible.

# బాప్తిస్మము ఎవరు పొందాలి

బాప్తిస్మాన్ని తీసికోండని అడగిన కొందరు, బాప్తిస్మం పొందడానికి సిద్ధంగా ఉండరు. కొందరైతే బాప్తిస్మం పొందడానికి నిరాకరిస్తారు ఎందుకంటే బాప్తిస్మంలో జరుగవలసిన మార్పులు వారు అంతకు ముందే పొందామని తలుస్తారు.

## బాప్తిస్మం పొందడానికి ఒకడు ఎప్పుడు సిద్ధంగా ఉంటాడు?

యుక్త వయస్సుకు చేరకముందు బాప్తిస్మం కావాలనే పసివారికి బాప్తిస్మం యివ్వాలంటే యిచ్చేవారు ఎల్లప్పుడు అక్కర కనుపరచుతూ ఉంటారు. బాప్తిస్మం కావాలని వెదకే వ్యక్తి వయస్సును బైబిలు నిర్ధారించలేదు. పన్నెండేండ్ల ప్రాయంలో యేసు దేవాలయంలోనికి వెళ్లాడు (లూకా 2:42). పన్నెండేండ్ల ప్రాయంలోని పిల్లలకు బాప్తిస్మ మియ్యవచ్చునని కొందరు అన్నారు. ఆ ప్రాయంలో ఆయన, ‘‘... నా తండ్రి పనుల మీద నుండవలెనని మీరెరుగరా?’’ అని ఆయన తన తల్లిని అడిగాడు (లూకా 2:49).

ఏదియెలాగున్నా, యేసు పన్నెండేండ్ల ప్రాయంలో బాప్తిస్మము పొందలేదు, ముప్పై ఏండ్ల వయస్సులో ఆయన బాప్తిస్మం పొందాడు (లూకా 3:23), ఆయన తన పరిచర్యకు ముందు ఆ కార్యం జరిగించాడు. ఈ విషయంలో ప్రభువు మనకు మాదిరి కాడనుకో. – ఎందుకంటె, పాపక్షమాపణ నిమిత్తము ఆయనకు బాప్తిస్మం అవసరం లేదు. బాప్తిస్మం పొందడానికి గాను అవసరమైన పనులను ఆయన చేయనవసరం లేదు: అంటే, ఆయన దేవుని వాక్యము బోధించనక్కర లేదు (యోహాను 6:45), యేసునందు ఆయన విశ్వాసముంచనవసరం లేదు (యోహాను 8:24), పాపముల విషయమై ఆయన మారుమనస్సు పొందనక్కరలేదు (అపొ. 17:30), యేసును ఒప్పుకొన నవసరం లేదు (రోమా 10:9, 10). ప్రశ్న వయస్సుకు సంబంధించింది కాదు, కాని గ్రహింపు, లెక్క చెప్పవలసిన బాధ్యత, మరియు అపేక్షకు సంబంధించినది. పసివారు ఆయా సంవత్సరాల్లో యుక్త వయస్సుకు వస్తారు.

బాప్తిస్మం పొందగోరేవారి సిద్ధపాటుని నిర్ణయించడానికి గాను ఈ క్రింద యివ్వబడిన కనీసం కొన్నింటినైనా ఆలోచింపవచ్చు:

1. నీవు ఎందుకు బాప్తిస్మం పొందగోరుచున్నావ్?
2. నీవు పాపివా? నీ పాపమును బట్టి దేవుడు నిన్ను శిక్షించునని భయపడుతున్నావా?
3. నీ పాపములను బట్టి నీవు దేవునినుండి వేరు చేయబడ్డావని నీవు నమ్ముతున్నావా?
4. ఇప్పుడే దేవుడు నీకు తీర్పు తీర్చినట్టయితే, ఆయన నిన్ను పరలోకానికి తీసికొంటాడా లేక నరకానికే పంపుతాడా?

5. నీపట్ల దేవుని వైఖరి ఎలా ఉంటుందని నీవు అనుకుంటావ్? నీ పాపములను బట్టి ఆయన తన ముఖాన్ని నీ వద్దనుండి కప్పుకుంటాడనుకుంటావా?
6. యేసు ఎవరని నీవు నమ్ముతావు (యోహాను 8:24; రోమా 10:9)?
7. నీవు నేడు చనిపోతే, పాపిగానే చస్తావా (యోహాను 8:21)?
8. మారుమనస్సు అంటే ఏంటి?
9. నీ పాపములను క్షమించడానికి ప్రభువైన యేసు ఏమి చేశాడు (మత్తయి 26:28)? నీ పాపములను క్షమించి, కడిగి వేయగలదేది (హెబ్రీ. 9:22; ప్రకటన 1:5)? ఇది ఎప్పుడు సంభవిస్తుంది?
10. నీవు బాప్తిస్మం పొందినప్పుడు, ఇప్పుడు జీవించిన దానికి భిన్నంగా ఎలా జీవించబోతావు?
11. నీ పాపములు క్షమింపబడడానికి నీవు ఏమి చేయాలి?
12. నీవు బాప్తిస్మం పొందినప్పుడు, యేసు క్రీస్తు నీ జీవితపు ప్రభువుగా మారుతాడా? యేసు నీ ప్రభువు అంటే అర్థం ఏమిటి?
13. నీవు బాప్తిస్మం పొందినప్పుడు ఎవరి సంఘంలో ప్రవేశిస్తావ్?
14. నూతన జీవితాన్ని ఆరంభించడానికి నీవు సిద్ధంగా ఉన్నావా?

తాను పాపియని గుర్తించిన వ్యక్తి పాపములను బట్టి తాను దేవునినుండి వేరుచేయబడినట్టు అతడు గుర్తిస్తాడు. యేసు ప్రభువని రక్షకుడని, ఎవని రక్తము పాపమును క్షమింపగలదో, ఆ ప్రభువైన యేసును వెంబడించడంలో, అతడు తన జీవితాన్ని మార్చుకొనడానికి యిష్టపడినట్టయితే, తప్పుగానున్న తన సంబంధాన్ని దేవునితో ఒప్పుగా చేసికొనవలెనని గుర్తించినట్లయితే, అప్పుడు అతడు బాప్తిస్మం పొంద సిద్ధంగా ఉన్నాడు. అతని పాపములు క్షమించబడతాయని, దేవునితోను తనతోటి క్రైస్తవులతోను సహవాసంలో ప్రవేశిస్తాడని అతడు గ్రహించవలసి ఉంటుంది.

## ఇంతకు ముందే బాప్తిస్మం పొందినవాని సంగతి ఏమిటి?

వారు బాప్తస్మం పొందినప్పుడు తాము చేస్తున్నదాని భావాన్ని వారు గ్రహించకపోయినా, యింతకు ముందుగా బాప్తిస్మం పొందినవారు రక్షింపబడ్డారని నమ్ముతారు. బాప్తిస్మం పొందినప్పుడు దేవుని చిత్తాన్ని వారు ఎరుగనట్లయితే, లేఖనానుసారమైన బాప్తిస్మం అవసరాన్ని వారు చూచేలా ఈ క్రింది ప్రశ్నలు వారికి సహాయపడవచ్చు.

1. నీవు ముంచడం పొందేవా?
2. నీవు బాప్తిస్మం పొందినప్పుడు నీ వయస్సెంత?
3. నీవు స్వయంగా బైబిలు చదువుతున్నావా?
4. బాప్తిస్మాన్ని గూర్చి నీవు ఎరిగినది మీ సంఘపు ఉపదేశం లేక బోధనుండి విన్నదేనా?
5. నీకు బాప్తిస్మమిచ్చిన సువార్తికుడు ఏ మత శాఖకు చెందినవాడు?

6. సువార్త సభలో నీవు ముందుకు వెళ్లావా?
7. నీవు ముందుకు వెళ్లినప్పుడు ఏమి జరిగిందో వర్ణించు. ఇతరులు నీతో ప్రార్థించిరా? ''పాపి ప్రార్థన'' అనబడేదాన్ని అతడు నీచేత చెప్పించాడా?
8. నీవు స్థానిక సంఘం యెదుట ఈలాటి ఒప్పుకోలు చేశావా: ''దేవుడు క్రీస్తును బట్టి నా పాపాలు క్షమించాడని నేను నమ్ముతున్నా?'' అలాగైతే, అది నీవు జరిగించిన తరువాత నీవు రక్షింపబడ్డావని నీవు ఆలోచించావా?
9. నీవు రక్షింపబడ్డావని జనులు ఆనందించి నిన్ను అభినందించారా? ఏ సమయంలో వారు దీనిని జరిగించారు?
10. సమాజం ముందుకు నీవు వెళ్లినప్పుడు ఆత్మ సంబంధమైన నీ స్థితిని గూర్చి ప్రసంగీకుడు ఏమని ప్రకటించాడు?
11. ఇది జరిగిన ఎంత కాలానికి నీవు బాప్తిస్మం పొందావు?
12. నీవు బాప్తిస్మం ఎందుకు పొందావ్?
13. (ఎఫెసీ. 4:5లోని) బైబిలు యొక్క ఒకే బాప్తిస్మంతో యిది ఎలా పోల్చబడుతుంది?

మన బాప్తిస్మం చట్టబద్ధంగా చెల్లేది లేనిది ఎవరు బాప్తిస్మమిచ్చారు అనేదానిమీద ఆధారపడదు. మన స్వంత గ్రహింపు, సమర్పణలనేవే దానిని నిర్ధారిస్తాయి. బైబిలు యొక్క ఆ ఒక్క బాప్తిస్మాన్ని (ఎఫెసీ. 4:5) మనం పొందినట్టు నిశ్చయం చేసికోవాలి. అనేకులు బాప్తిస్మం అనబడేది పొందారు గాని ఆ ఒక్క బాప్తిస్మాన్ని పొందలేదు. ఒకే బాప్తిస్మాన్ని పొందనివారు తమ గర్వాన్ని అణచుకొని దేవుని ఒకే బాప్తిస్మానికి తన్ను తాను లోబరచుకోవాలి.

జి. సి. బ్రీవెర్ సరిగా చెప్పాడు:

> గనుక, మన తీర్మానమేమంటే, లేఖనాలు బోధించినట్టు బాప్తిస్మం పొందిన ఎవ్వరైనా, బాప్తిస్మం పాపక్షమాపణ నిమిత్తమని ఎరిగి బాప్తిస్మం పొందియుండాలి. లేక రక్షణకు అది యొక షరత్తని ఎరిగియుండాలి. అతనికి యిది తెలియనట్లయితే, ఎక్కడో కొంత తప్పుగా చదవడం లేక ఎక్కడో తప్పు త్రోవకు నడిపింపబడడం జరిగింది.[1]

సూచనలు

[1]G. C. Brewer, *Contending for the Faith* (Nashville: Gospel Advocate Co., 1941, 175-76. (Emphasis his.)

# ఆత్మ సంబంధమైన సున్నతిగా బాప్తిస్మము

> ''మీరును, క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి. మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి. మరియు అపరాధములవలనను శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులైయుండగా, ... మన అపరాధములనన్నిటిని క్షమించి, ఆయనతో కూడ మిమ్మును జీవింపచేసెను'' (కొలస్సీ. 2:11-13 ).

బాప్తిస్మాన్ని గూర్చి కొలస్సీ. 2:11-13ను చర్చించకముందు, పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క ఉద్దేశాన్ని గమనించుదాం. కొలస్సీ పత్రికలో ప్రధానంగా ఒత్తి పలికేది క్రీస్తు ప్రభువు యొక్క గొప్పదనం. గాఢమైన మానవ అవసరాలకు యేసే జవాబని, మరియు క్రీస్తునందు మనకు విమోచనయు, మన అపరాధములకు పరిహారము కలిగియున్నదని గట్టిగా ఉద్ఘాటించబడింది (కొలస్సీ. 1:14). క్రీస్తు ప్రభువుకున్న గొప్ప విశేష లక్షణాలను మనం ఎరిగి ఉండడంవలన ఆయనయందు మనకు నమ్మిక కలుగుతుంది (కొలస్సీ. 1:15-18).

అంధకార సంబంధమైన అధికారంలోనుండి క్రైస్తవులు విడుదల చేయబడినవారై దేవుని కుమారుని యొక్క రాజ్య నివాసులుగా చేయబడ్డారు (కొలస్సీ. 1:13). ఈ రచన వ్రాసే సమయానికే: (1) క్రీస్తు రాజైయున్నాడనియు, (2) ఆయనకు రాజ్యమున్నదనియు, (3) పాపక్షమాపణ లభ్యమౌతుందనియు (4) ప్రజలు ఆయన రాజ్యంలోనికి ప్రవేశిస్తున్నారనియు యిందు గుప్తం చేయబడింది. ప్రభువైన యేసు పౌలు (సౌలు) కు ప్రత్యక్షమైనప్పుడు అన్యజనుల మధ్య అతడు చేయవలసిన పరిచర్యను గూర్చి తెలిపినప్పుడు: ''వారు చీకటిలోనుండి వెలుగులోనికిని సాతాను అధికారమునుండి దేవుని వైపుకును తిరిగి, నాయందలి విశ్వాసముచేత పాపక్షమాపణను, పరిశుద్ధపరచబడినవారిలో స్వాస్థ్యమును పొందునట్లు వారి కన్నులు తెరచుటకై నేను నిన్ను వారియొద్దకు పంపెదనని చెప్పెను'' (అపొ. 26:18). చీకటిలోనుండి వెలుగులోనికి ఎవరైతే మార్చబడ్డారో వారి పాపాలు క్షమించబడ్డాయి, వారు క్రీస్తు రాజ్యంలో ఉన్నారు.

క్రీస్తునందు మనకు విమోచనయు, మన అపరాధములకు క్షమాపణయు కలుగుతుంది (కొలస్సీ. 1:14). దేవునితో తెగిపోయిన మన బాంధవ్యాలను యేసు ప్రభువు యొక్క రక్తము సరిచేయగలదు (1:20-22).

పైగా, ప్రభువైన యేసు – దేవుని స్వరూపియైయున్నందునను (1:15); సర్వ సృష్టికి ఆదిసంభూతుడై ఉన్నందునను (1:15); సమస్తాన్ని సృజించినవాడైనందునను (1:16); ఆయనే

సమస్తానికి ఆధారభూతుడై ఉన్నందునను (1:17); ఆయన అన్నిటికంటే ముందుగా ఉన్నవాడై నందునను (1:17); సంఘము అను శరీరమునకు శిరస్సైయున్నందునను (1:18); ఆయన మృతులలోనుండి లేచినవారిలో ఆదిసంభూతుడైనందునను (1:18); అన్నిటిలో ఆయనకు ప్రాధాన్యత ఉన్నందునను (1:18) ఆయన మహా ఘనుడైయున్నాడు.

ఆయన మన ప్రభువైయున్న వాస్తవంనుండి ఎవడును మనలను తొలిగించకుండేలా యేసును గూర్చి పౌలు ఈ ప్రాథమిక వాస్తవాలను తెలియజేశాడు (2:4, 8). ఆయనయందు ఈ క్రింద వర్ణించబడ్డవి ఉన్నాయి: ''బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి'' (2:3); ''దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది'' (2:9). మనలను సంపూర్ణులుగా చేయు సామర్థ్యము ఆయనయందు ఉంది (2:10), మనం బాప్తిస్మం పొందినప్పుడు క్రీస్తు సున్నతి మన పాపములను తొలగిస్తుంది (2:11–13). ఈ వాస్తవాలు క్రీస్తునందలి మన నమ్మికకు తగిన హేతువులను యివ్వాలి. మనుష్యుల ఉపదేశాలను, ధర్మశాస్త్ర సంబంధమైన ఆచరణలను నిరాకరించేలా అవి మనలను నిలిపాయి (2:8, 14–17).

క్రీస్తు మనకు లేకున్నట్టయితే, నిరీక్షణలేనివారము, దేవుడులేనివారమైయుంటాం. కాని మనం ఆయనయందున్నవారమైతే, ఆయన రక్తంవలన సమీపస్థులంగా ఉంటాం. ఎఫెసీ. 2:13 యిలా అంటుంది: ''అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తంవలన సమీపస్థులైయున్నారు.''

మనము క్రీస్తునందును ఆయన మనయందుండడం మహిమ నిరీక్షణయై ఉంటుంది (కొలస్సీ. 1:27). ఆయనయందు శరీరేచ్ఛలతో కూడిన స్వభావంనుండి విడిపించబడినవారమై, ఆత్మ సంబంధంగా జీవింపజేయబడ్డాం, మన పాపములన్నియు క్షమించబడ్డాయి (కొలస్సీ. 2:11–13).

క్రీస్తుకు నమ్మకస్థులైయుండుడని 2వ అధ్యాయంలో పౌలు క్రైస్తవులను కోరడంలో కొనసాగాడు. వారు ఆయనకు చెందినవారని తెలిపాడు ఎందుకంటె, ఆయననుండి వారు ఆత్మ సంబంధమైన సున్నతి పొందారు. ఆత్మ సంబంధమైన ఈ సున్నతి అంటే ఏమి?

## బాప్తిస్మము సున్నతివంటిది

> మీరును, క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయన యందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి (కొలస్సీ. 2:11).

దేవుడు అబ్రాహాముతోను, అతని సంతానంతోను నిబంధన చేశాడు. ఆ నిబంధనకు ముద్రగా వారు సున్నతి పొందితే ఆయన వారికి దేవుడైయుంటానని సెలవిచ్చాడు (ఆది. 17:7–11). సున్నతి పొందని మగవాడు తన జనులలో ఉండకుండ కొట్టివేయబడతాడు (ఆది. 17:14).

ఆత్మ సంబంధమైన భావంలో పౌలు సున్నతిని బాప్తిస్మానికి పోల్చాడు. సున్నతి పొందిన శిశువునుండి గోప్యాంగ చర్మము తొలగించబడినట్టు, క్రైస్తవుని హృదయంలోనుండి శరీరేచ్ఛలతో కూడిన స్వభావం తీసివేయబడాలి. బాప్తిస్మాన్ని సున్నతితో పోల్చుతూ, బాప్తిస్మమందు ఆత్మ సంబంధమైన సున్నతి జరుగుతుందని పౌలు చెప్పాడు. బాప్తిస్మమందు, తన శరీర సంబంధమైన యిచ్ఛలును, అలవాట్లును ఆత్మ సంబంధంగా సున్నతి చేయబడతాయి (కొలస్సీ. 2:11).

''విసర్జించుట'' అనే ప్రయోగం (GK.: *apekdusis*) ''గత జీవితంతో సంపూర్ణంగా తెగతెంపులు చేసికొంటుంది. రూపకాలంకారంలోనైతే అయిష్టమైన వస్త్రముల జతను తీసివేసి ఆ వస్త్రములు లేకుండుట.''[1] ఇక్కడ వర్ణించబడిన సున్నతి ''చేతులతో చేయబడనిది, అంటే, సంపూర్ణంగా అది దేవుని పనియై ఉంది. ... దేవుడు చేసిన పని, బాప్తిస్మమందు అనుభవింపబడు తుందని పౌలు నొక్కి పలికాడు.''[2] (అలాటి ప్రయోగాలు మార్కు 14:58; 2 కొరింథీ. 5:1ల్లో కన్పిస్తాయి.)

''శరీరేచ్ఛలతో కూడిన స్వభావం'' అనేది ''పాప శరీరము'' అని కూడ సూచింపబడవచ్చు (రోమా 6:6 ), ''మరణమునకు లోనగు శరీరం'' (రోమా 7:24). శరీరమును మాంసమును పాపముతో కూడినవి కావు – క్రీస్తు రక్త మాంసములతో పాలివాడవ్వడమే దీనికి రుజువు (యోహాను 1:14; రోమా 1:3) – అయితే పాపము వాటి ద్వారా చొరవు చేసికొంటుంది. ''శరీరేచ్ఛల'' ద్వారా పాప సంబంధమైన విషయాలు మనలను శోధిస్తాయనేది పౌలు యొక్క అర్థం (గలతీ. 5:24). శరీర సంబంధమైన విషయాలకు ఈ వాంఛలు ఒక విధంగా – బాప్తిస్మమందు ఆత్మ సంబంధంగా పాల్గొన్నవారికి తొలిగింపబడతాయి.

సున్నతికి, బాప్తిస్మానికి మధ్యగల సంబంధం విదితమే (కొలస్సీ. 2:11, 12). వృద్ధి చెందుతున్న పౌలు యొక్క ఆలోచన ఏమంటే – బాప్తిస్మమందు క్రీస్తు యొక్క సున్నతి ముగింప బడింది.

ముర్రే హారిస్ యిలా అన్నాడు: ''మృతులలోనుండి యేసును లేపి తన శక్తిని ప్రదర్శించిన దేవుని శక్తివంతమైన కార్యములో విశ్వాసం ద్వారా క్రీస్తుతో కూడ ఆత్మ సంబంధంగా లేచినప్పుడు బాప్తిస్మంలో హృదయమందు సున్నతి జరుగుతుంది.''[3]

## బాప్తిస్మం యొక్క అర్థం

> మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి (కొలస్సీ. 2:12).

కొలస్సీ పత్రికలో ''బాప్తిస్మము'' అంటే ఏమో పలు విధాలుగా చూడబడింది:

(1) పౌలు సూచించింది ఆత్మ బాప్తిస్మమే గాని నీటి బాప్తిస్మం కాదని కొందరు తలంచారు. అయితే యిది నిజం కాదు. బాప్తిస్మపు సూచనకు సంబంధించి ఆల్బ్రెచ్ ఓపెక్ యిలా అన్నాడు, ''సందర్భం వేరుగా చూపించనట్లయితే, బాప్తిస్మానికి క్రొత్త నిబంధన రిఫరెన్సులు నీటి బాప్తిస్మాన్ని సూచించేవిగానే భావించాలి. బాప్తిస్మమంటే సాంకేతికంగా, 'నీటిలో బాప్తిస్మమివ్వడం' అనే అర్థం. అందును బట్టి సాధనాన్ని ప్రత్యేకించి చెప్పడం అనవసరం.''[4]

మన రక్షణలో ఆత్మ సంబంధమైన దేవుని భాగం పాప శరీరమును తొలిగించి మన పాపములను క్షమించడం. దేవుడు ఏమి చేస్తున్నాడో దానియందు విశ్వాసముంచి బాప్తిస్మంగా ప్రత్యుత్తరమివ్వడం మన వంతు.

(2) పౌలు సూచించేది సూచన ప్రాయమయ్యిందేగాని అక్షరార్థమయిన బాప్తిస్మం కాదు

అని కొందరు చెప్పారు. ఇది కూడా నిజం కానేరదు. బాప్తిస్మం సూచన ప్రాయమయ్యిందని బైబిలులోని యితర లేఖన భాగాలు కూడా భావించియున్నట్టయితే, ఆలాటి భావన చట్టబద్ధంగా చెల్లదే. ఏదియెలాగున్నా, బాప్తిస్మము నీటితో కూడిన భౌతిక కార్యమని యితర ప్రతిపాదనలు సూచిస్తున్నాయి (మత్తయి 3:13–17; అపొ. 8:35–39).

(3) మరో విధానంలో చేసిన ఆలోచన ప్రకారం, ''రక్షించు విశ్వాసాన్ని'' దేవుడు ఒకని హృదయంలో పెట్టిన దానికి ప్రతిఫలంగా బాప్తిస్మం వస్తుందని పౌలు బోధించినట్టు భావించబడింది. ''యేసును తిరిగి లేపిన దేవుని మహా కార్యమందలి విశ్వాసము, రక్షించు విశ్వాసమైయుంది (రోమా 4:24; 10:9); యేసును ఎలాగు ఆయన మృతులలోనుండి లేపాడో ఆయన యొక్క అదే బలమైన కార్యము ఆత్మలో చేయబడింది (ఎఫెసీ. 1:19, 20).''[5]

ఏదియెలాగున్నా, నశించిన వాని హృదయంలో దేవుడు విశ్వాసాన్ని పెట్టడమనే భావన మత శాఖల సిద్ధాంతానికి సంబంధించినదేగాని లేఖనాలకు సంబంధించింది కాదు. దేవుని వాక్యాన్ని వినడంవలన విశ్వాసం కలుగునని బైబిలు బోధిస్తుంది (యోహాను 17:20; 20:30, 31; అపొ. 17:11, 12; రోమా 10:17).

(4) మరొక ఆలోచన ఏమంటే – బాప్తిస్మం పొందేవాని జీవితంలో దేవుడు జరిగించే ఏ కార్యమందు గాక, బాప్తిస్మం పొందే విశ్వాసం క్రీస్తు యొక్క పునరుత్థానంలో ఉంచాలి అనేది. వ్యాఖ్యానాలలో చాల తక్కువ భాగం ఈ వ్యాఖ్యానాన్ని వ్యక్తపరచాయి.

(5) బహు ఖచ్చితమైన భావమేమంటే – పౌలు సూచించేది కేవలం నీటి బాప్తిస్మమే. అందులో బాప్తిస్మం పొందే వ్యక్తి దేవుడు చేసే పనియందు విశ్వాసముంచుతాడు – మృతులలోనుండి యేసును లేపిన పని వంటిదే – యేసు యొక్క మరణ పునరుత్థానాలలోని రక్షించే మేలులు అతని జీవితానికి వర్తిస్తాయి. సందర్భానుసారంగాను, న్యాయ సమ్మతమైన వ్యాఖ్యానాలతోను యిది అనుగుణంగా ఉంటుంది.

రాల్ఫ్ పి. మార్టిన్ యిలా అన్నాడు,

> గనుక క్రైస్తవ బాప్తిస్మము ఆత్మ సంబంధమైన సున్నతికి ప్రత్యుత్తరమిస్తుంది. అది క్రీస్తు యొక్క విమోచన సాధించింది. దానికి బాప్తిస్మం పొందేవారిపట్ల వ్యక్తిగతమైన గుర్తింపును అంగీకారమును అది కోరుతుంది. తప్పని సరియైన విశ్వాసము ఆ కర్మవైపు గాక, ''పవిత్ర కార్యాన్ని'' జరిగించే దేవునియందు ఉంచాలి, (ఆయన) క్రీస్తు యొక్క మరణ పునరుత్థానాలయందలి రక్షించే శక్తిని అందు మరణించి లేపబడిన వారికి వర్తింపజేస్తాడు, మరియు వారిని పాపము జయింపబడిన దైవికమైన జీవపు పరిధియందు నిలుపుతాడు (రోమా 6:7, 9–11).[6]

హెర్బర్ట్ ఎమ్. కార్సన్ సరిగా గమనించాడు:

> దేవుని బలమైన కార్యము క్రీస్తుయొక్క పునరుత్థానమునందు ముందుగానే ప్రదర్శింపబడింది. అలాగున అది విశ్వాసి యొక్క నమ్మికకు వస్తువు లేక ఉద్దేశమయ్యింది. అప్పుడు వాదన ఈ విధంగా ఉంటుంది: వారు క్రీస్తు యొక్క పునరుత్థాన వాస్తవాన్ని అంగీకరించారు. అది దేవుని శక్తియొక్క ప్రదర్శనకు సూచనయై ఉంది, మరియు ఆ శక్తిమీద ఆధారపడి క్రీస్తుతో ఐక్యము కలిగియున్న ఆత్మ సంబంధమైన పునరుత్థానాన్ని వారు ఎరుగుదురు.[7]

జి. ఆర్. బీస్లీ – ముర్రే యిలా వ్రాశారు,

> మనిషి స్వభావం ఎలాగున్నా దేవుడు పని చేస్తాడని, లేక బాప్తిస్మమందు దేవుడు ఏమి చేస్తాడో గ్రహింపకున్నా లేక బాప్తిస్మం తరువాత తగిన ప్రతిచర్య చేయాలనే ఉద్దేశాన్ని కనుపరచకపోయినా విశ్వాసం యొక్క పని కేవలం బాప్తిస్మం కొరకు అడగడమేననేది దానిని తప్పుగా వివరించినట్టే ఔతుంది.[8]

బాప్తిస్మం పొందేవానికి చురుకైన విశ్వాసం ఉండడం అవసరమని బీస్లీ – ముర్రే చూచారు. ఇక్కడ సూచింపబడిన విశ్వాసము క్రీస్తు లేపబడ్డాడన్న వాస్తవమందు కాదు, తన సొంత జీవితంలో తాను బాప్తిస్మం పొందేటప్పుడు దేవుని పనిలో ఏమి జరుగుతుందో దానియందలి విశ్వాసం. ఇంకను అతడిలా అన్నాడు,

> ... విశ్వాసిని మృతులలోనుండి లేపడానికి విశ్వాసానికి శక్తి తనలో లేదు – దాన్ని జరిగించడానికి అది దేవునివైపు చూస్తుంది, అయితే ఈ ప్రతిపాదన ప్రకారం, బాప్తిస్మం పొందేవాని విశ్వాసానికి ప్రత్యుత్తరంగా బాప్తిస్మమందు మృతులను లేపుటకు దేవుడు తన సర్వశక్తితో కార్యాన్ని జరిగిస్తాడు. ఆయన ఉక్త కర్మ యొక్క చురుకైన విశ్వాసానికి వేరుగా దేవుడు మరణమునుండి లేపుతాడనేదే బాప్తిస్మమందు ఉద్దేశింపబడలేదు.[9]

పరిశుద్ధ లేఖనముల వ్యాఖ్యానంలో: కొలస్సయులకు, కర్ల్ బౌనే యిలా అన్నాడు,

> అప్పుడు దేవుడు అభివర్ణింపబడ్డాడు: ఆయనను మృతులోనుండి ఎవరు లేపాడు, ఎందుకంటే సిలోజిజమ్ అనే తార్కికవాదము పయనిస్తుంది: దేవుడు క్రీస్తును లేపాడు, అప్పుడు ఆయన నన్ను కూడా నూతన జీవానికి తేగలడా (ఎఫెసీ. 1:19, 20తో పోల్చి చూడు)? ఖచ్చితంగా ''దేవుడు చేసిన పని'' యందలి విశ్వాసం ద్వారానే అది అనుభవించ బడుతుంది.[10]

విలియం బార్క్లే యిలా వ్రాశాడు,

> యేసు క్రీస్తును మృతులలోనుండి లేపిన దేవుని శక్తి యొక్క అమోఘమైన పనియందు ఒక మనుష్యుడు విశ్వసించినప్పుడు మాత్రమే అది జరుగగలదు. సిలువ ద్వారా యేసు క్రీస్తును ఏ శక్తి తెచ్చిందో, పునరుత్థానంలో ఏది ఆయనను లేపిందో అదే తన కొరకును జరిగించగలదని అప్పుడు మాత్రమే అతడు ఒప్పింపబడగలడు.[11]

''దేవుడు చేసిన పనియందలి విశ్వాసము ద్వారా'' ఆ మార్పు కలుగుతుందని మార్విన్ ఆర్. విన్‌సెంట్ నొక్కి పలికాడు, అంటే, ''దేవుడు పనిచేసే విశ్వాసం కాదు, క్రీస్తు యొక్క పునరుత్థానంలో ప్రదర్శింపబడిన ... దేవుని పనియందు నీ విశ్వాసం.''[12]

ఒక మంచి సంగ్రహం రాబర్ట్ జి. బ్రాఛర్ మరియు యూగేన్ ఎ. నిడలచే యివ్వబడింది:

> [కొలస్సీ. 2:12] యొక్క కేంద్ర భాగం ఈ విధంగా భాషాంతరీకరణ చేయవచ్చు: ''నీవు

బాప్తిస్మం పొందినప్పుడు, దేవుడు నిన్ను కూడ తిరిగి జన్మింపజేశాడు, తన శక్తిచేత, అన్నట్టు. క్రీస్తుతో కూడ నిన్ను లేపాడు, అన్నట్టే. దేవుని శక్తియందలి నీ విశ్వాసానికి ప్రతిఫలంగా యిది సంభవించింది.''[13]

బాప్తిస్మమందు మేలు పొందే వ్యక్తి ఎవరంటే – యేసు మృత దేహానికి ప్రాణమిచ్చిన దేవుని శక్తియే పాపములో చనిపోయినవానికి ఆత్మ సంబంధమైన జీవాన్ని ప్రసాదిస్తుందని విశ్వసించ గలవాడే. సువార్తికునియందు కాని, నీళ్లయందు గాని, (బాప్తిస్మమనే) ఆ కార్యమందేగాని, లేక క్రీస్తు యొక్క పునరుత్థానమందేగాని కాక, (భౌతికంగా గాని లేక ఆత్మ సంబంధంగా గాని) జీవమును ప్రసాదించగల తన శక్తిని యేసును లేపుటయందు ప్రదర్శించిన దేవుని పనియందలి విశ్వాసమై యుండాలి. యేసు యొక్క మృత దేహంలో దేవుడు నూతన జీవాన్ని ఉంచాడని ఒకడు నమ్మగలిగినట్లయితే, తాను బాప్తిస్మం పొందినప్పుడు దేవుడు ఆత్మ సంబంధమైన జీవాన్ని, పాపక్షమాపణను అనుగ్రహించగలడని తన విశ్వాసానికి నిశ్చయమైన ఆధారాన్ని తప్పక అతడు కలిగియుండగలడు.

బాప్తిస్మమనే కార్యం యొక్క చెల్లుబడి దేవుడు చేసేదానియందున్న విశ్వాసం మీద ఆధారపడియుంటుంది. అలాటి విశ్వాసం లేకుండ బాప్తిస్మమనేది కేవలం వట్టి విలువలేని కర్మయై ఉంటుంది. బాప్తిస్మము తనంతట అదే – విశ్వాసము గ్రహింపు లేకుండా ఆత్మ సంబంధంగా సున్నతి చేయలేదు సరిగదా – క్రీస్తుతో జీవింప చేయలేదు. దేవుడు చేసే కార్యంలో విశ్వాసం కావాలి. మన పాపపు యిచ్ఛలను, మన పాపములను దేవుడు తొలిగించి ఆత్మ సంబంధంగా ఆయన మనలను జీవింపజేస్తున్నాడు. అదంతా ఆయన ఏమి చేయగలడు, చేస్తాడు అనేదాని మీద మనకున్న విశ్వాసాన్ని బట్టియే. ప్రభువైన యేసుతో ఆయన సమాధి పునరుత్థానంతో మనం కలిసియున్నప్పుడు మాత్రమే యిది సంభవిస్తుంది. దీనిని మనం బాప్తిస్మమందు – భౌతికంగాను, ఆత్మ సంబంధంగాను జరిగిస్తాం.

దీన్ని మనం యిలా ముగించాలి: (1) మనం బాప్తిస్మం పొందేటప్పుడు, జీవమును, పాప క్షమాపణయు ప్రసాదించడానికి దేవుడు పనిచేస్తున్నట్టు విశ్వాసాన్ని పౌలు తిలకించాడు. (2) ఆలాటి ప్రతిఫలాలు తేగల శక్తి లేక సామర్థ్యం బాప్తిస్మమందు లేదు. బాప్తిస్మం ఒక అపురూపమైన సమయం. దానిలో క్రీస్తుతో కూడ పాతిపెట్టబడి ఆయనతో కూడ మనం లేపబడినప్పుడు – క్రీస్తును మృతులలోనుండి లేపినప్పుడు – క్రీస్తును మృతులలోనుండి లేపినవాడు మనలను కూడ ఆత్మ సంబంధమైన నూతన జీవాన్ని, పాపక్షమాపణను అనుగ్రహించునట్లు లేపుతాడు.

## జీవింపజేసి, క్షమించాడు

మరియు అపరాధములవలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులైయుండగా, ... మన అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతో కూడ మిమ్మును జీవింపచేసెను (2:13).

తాము బాప్తిస్మము పొందినప్పుడు దేవుని శక్తి ఏమి చేయగలదో దానియందు విశ్వాసముంచిన వారు జీవింపజేయబడతారు. అలాటి మార్పు జరుగుతుందనడానికి పౌలు రెండు రూపాలను వినియోగించాడు (కొలస్సీ. 2:11-13)

బాప్తిస్మానికి ముందు కొలస్సయులు ''సున్నతి లేనివారై'' శరీరేచ్ఛలచేత అదుపులో ఉంచబడియున్నట్లు పౌలు చెప్పాడు. వారు ''పాపములో చచ్చియున్నట్లు'' కూడా అతడు వర్ణించాడు – అంటే, ఆత్మ సంబంధంగా మృతులైయుండి ''పాపముతో కలుషితమైయున్నారు.'' బాప్తిస్మమందు మార్పు జరిగింది: శరీరేచ్ఛలతో కూడిన స్వభావము తొలిగించబడడంచేత వారు ఆత్మ సంబంధంగా సున్నతి చేయబడినవారయ్యారు. అంతేగాక, క్రీస్తు యొక్క పునరుత్థానంలో వారు ఆత్మ సంబంధంగా పాలివారయ్యారు. దేవుడు ఏమి చేయగలడో దానియందలి వారి విశ్వాసంవలన, పాపము విషయమై చనిపోయి నీతి విషయమై బ్రదికింపబడ్డారు. వారి గత స్థితిని కలిగించిన పాపము బాప్తిస్మమందు తొలిగింపబడింది. ఆ విధంగా వారిని ఆత్మ సంబంధంగా సున్నతి పొందినవారినిగాను, ఆత్మ సంబంధంగా బ్రదికింపబడినవారినిగాను చేసింది. కొలస్సయులను గూర్చి పౌలు యిలా అన్నాడు: ''మరియు అపరాధములవలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను మీరు మృతులైయుండగా, ... మన అపరాధములనన్నిటిని క్షమించి, ఆయనతో కూడ జీవింపచేసెను'' (కొలస్సీ. 2:13).

పౌలు సందేశం యొక్క యోగ్యమైన సంగ్రహాన్ని ఎ.టి. రాబర్ట్ సన్ యిచ్చాడు: ''దేవుడు జీవాన్ని యిచ్చాడు, ఆయన ఆత్మకు, శరీరానికి కూడా జీవాన్ని ప్రసాదించాడు. సందేహిస్తున్న వారి దేవుని శక్తిని పౌలు సమర్పిస్తున్నాడు.''[14]

తరువాత, బాప్తిస్మమందు క్రీస్తుతోపాటు పాతిపెట్టబడి లేపబడిన అనుభవాన్ని ఎలా వెంటాడాలో దాన్ని పౌలు బోధించాడు. ''మీరు క్రీస్తుతో లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటిమీదనేగాని, భూ సంబంధమైన వాటిమీదనే గాని మనస్సు పెట్టకుడి; ఏలయనగా మీరు మృతి పొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది'' (కొలస్సీ. 3:1, 2).

## సంగ్రహం

బాప్తిస్మం లేని విశ్వాసం అసంపూర్ణమైనది. దేవుని పనియందలి విశ్వాసం లేని బాప్తిస్మం చెల్లనిది. మనము బాప్తస్మమందు ప్రభువైన యేసు యొక్క సమాధి పునరుత్థానాలలో పాలుపొందడానికి యిష్టపడి మనకొరకు దేవుడు ఏమి చేయగలడో దానిపై నిలిచిన విశ్వాసం మీద మన రక్షణ ఆధారపడియుంది. దేవుని శక్తి క్రీస్తును మృతులలోనుండి లేపినట్లయితే, అదే శక్తి మనలను నూతన జీవానికి లేపగలదు అని చెప్పే విశ్వాసం అదే. ప్రభువైన యేసుతో మనం ఈ రూపాంతరం అనుభవించినట్లయితే, భూ సంబంధమైన గమ్యాలనుండి పర సంబంధమైన గమ్యాల వైపుకు మన దృష్టిని మరల్చవలసియుంటుంది.

# బాప్తిస్మం ''ఎలాగు?'' ''ఎవరు?'' ''ఎందుకు?''

''మరియు – మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును'' (మార్కు 16:15, 16).

ప్రభువైన యేసును అనుసరిస్తున్నామని చెప్పుకునేవారిలో బాప్తిస్మం పట్ల వారు కనుపరచే వైఖరినిబట్టి విభాగాలుగా ఏర్పడ్డాయి. ''క్రైస్తవులు సాధారణంగా బాప్తిస్మము ఒక ఆజ్ఞయనే ఒప్పుదల కలిగియుండడంలో ఏకమైయుంటారు, కాని ఆ అంశంపై తప్ప మిగిలిన దాదాపు ప్రతి విషయంలోను విభాగింపబడినవారైయున్నారు.''[1] బాప్తిస్మంలో ఈ విభజనకు కారణమైన మూడు విషయాలు – బాప్తిస్మం ఎలా యివ్వాలి, ఎవరికి యివ్వాలి, మరియు దాని ఉద్దేశం అనేవే. ఈ మూడు విషయాలలో ఒక్కొక్కదానికి సంబంధించిన వివరాలు బైబిలు ఏమి యిస్తుందో చూద్దాం.

## బాప్తిస్మం ఎలా యివ్వబడింది?

నీట ముంచడం దేవునికి అంగీకారమని దాదాపు ప్రతి ఒక్కరు అంగీకరిస్తారు, కాని నీట ముంచడానికి బదులుగా చిలకరింపు, లేక కుమ్మరింపును దేవుడు అంగీకరిస్తాడా లేదా అనేదానిపై వాగ్వాదం తల ఎత్తుతుంది.

దేవునికి సంబంధించిన సమస్త విషయాలలో నిశ్చయమైన మార్గాన్నే మనం అనుసరించాలి. లేఖన భాగముల యొక్క ప్రయోగంలో ''బాప్తిస్మమిచ్చు'' అనే పదం నీట ముంచడాన్నే గాని, చిలకరింపును లేక కుమ్మరింపును సూచించదు.

మత సంబంధం కాని నిఘంటువులు బాప్తిస్మానికి నవీన అర్థాలు – ''చిలకరించు, కుమ్మరించు లేక ముంచు'' అని యిస్తాయి. శబ్ద లక్షణాన్ని యిచ్చేటప్పుడు ''బాప్తిస్మమిచ్చు'' అనేది దేనినుండి వచ్చిందో ఆ పదానికి అర్థం ''ముంచు'' లేక ''మునక'' అని వారు చెప్పుతారు.

> *The American Heritage Dictionary:* ''బాప్తిస్మమిచ్చు'' అనేది "Gk.: *baptein,* ముంచుట'' నుండి తేబడింది.[2]

> *The Anchor Bible Dictionary:* ''బాప్తిస్మమిచ్చు'' అనేదానికి గ్రీకు క్రియా వాచకం *baptizein,* అనేది *baptein,* ''ముంచు'' అనేదానినుండి రూపొందింది, ''తరచుగా ముంచు లేక తీవ్రముగా, మునుగు, ముంచు.''[3]

*Origins, a Short Etymological Dictionary of Modern English:* ‘‘సార్థకమైన మూలము గ్రీకు *baptizein*లో ఉంది, *baptein* మార్చబడిన రూపమది … నీట ముంచు.’’[4]

‘‘ముంచు’’ లేక ‘‘మునుగు’’ అనే నిర్వచనంతో ప్రధానమైన నిఘంటువులన్నీ ఏకీభవిస్తాయి.[5]

ఇంకను మనం యిలా చదువుతాం, ‘‘బాప్తిస్మం యొక్క ప్రారంభ విధానము, నీటిలో దేహమంతటిని ముంచడం, కాని 2వ శతాబ్దంనుండి విస్తరించి బాప్తిస్మం కుమ్మరించడం [‘‘పోయబడడం’’] అనే పద్ధతిగా అంగీకరింపబడింది’’[5]; ‘‘బాప్తిస్మమిచ్చిన పూర్వీకులు చూపించినట్టు ప్రాచీన కాలంలో సాధారణమైన పద్ధతి ముంచడమే.’’[6]

ఈ పద్ధతి యొక్క ఉద్దేశం స్పష్టంగా ఉంది. ఆండెర్స్ నిగ్రెన్ యిలా వ్రాశాడు: ‘‘బాప్తిస్మం పొందే వ్యక్తి నీళ్లలో ముంచబడినప్పుడు, ఆ కార్యము క్రీస్తుతో సమాధి చేయబడడాన్ని సూచిస్తుంది; మరియు అతడు నీటనుండి పైకి లేపబడినప్పుడు, క్రీస్తుతో కూడ లేపబడడాన్ని అది సూచిస్తుంది.’’[7]

రోమా 6:4ను గూర్చి ఎవరెట్ ఎఫ్. హారిసన్ ఎలా చెప్పాడు: ‘‘వాస్తవంగా, ఎంతటి క్షణ మాత్రంలోనైనా, [పౌలు] బాప్తిస్మపు నీట క్రింద దేహాన్ని ముంచడంలో, క్రీస్తుతో పాతిపెట్టబడినట్లు చిత్రించాడు.’’[8]

జె. బి. లైట్ ఫూట్ యిలా కామెంట్ చేశాడు, ‘‘ప్రొఫెసర్ [బి.] జోయెట్ సరిగా గమనించినట్లు, ‘చనిపోయి అనడానికి బదులు’ ‘పాతిపెట్టబడ్డారు’ అనే పద ప్రయోగాన్ని బాప్తిస్మాన్ని గుర్తు చేయడానికి అపొస్తలులు ప్రవేశపెట్టారు, [చిలకరించడం] బాప్తిస్మానికి జరిగే మన ప్రస్తుత ఆచరణలో ఆ సమాంతరం అంతర్థానమౌతుంది.’’[9]

మార్టిన్ లూథర్ యిలా వ్రాశాడు, ‘‘బాప్తిస్మం అనే పదం గ్రీకు పదం; లాటిన్‌లో అది MERSIO: పూర్తిగా నీళ్లతో చుట్టబడినట్టు, మనం దేనినైనా నీట ముంచినప్పుడు దానిని అలా తర్జుమా చేయవచ్చు. సాధారణంగా (సామాన్యుల మధ్య) ఆ ఆచరణ రద్దు చేయబడినట్టుంది. (ఎందుకంటే కొద్ది నీళ్లతో కేవలం వారిని చిలకరిస్తారే కాని పిల్లలనైనా వారు సంపూర్తిగా ముంచేది లేదు) ఏది లేనప్పటికి, వారు సంపూర్ణంగా ముంచబడాలి, వెంటనే వారిని పైకి లేపాలి, ఎందుకంటె ఆ శబ్దం యొక్క ఉత్పత్తి లక్షణం దానిని కోరుతున్నట్టుంది.’’[10]

బైబిల్లో ‘‘బాప్తిస్మమిచ్చు’’ అని కన్పించే సందర్భాల్లో, ‘‘ముంచడం’’ అనే అర్థాన్నే సూచిస్తుంది కూడా:

ఆ దినములలో యేసు గలిలయలోని నజరేతునుండి వచ్చి యొర్దానులో యోహాను చేత బాప్తిస్మముపొందెను. వెంటనే ఆయన నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చుచుండగా ఆకాశము చీల్చబడుటయు … (మార్కు 1:9, 10).

సలీము దగ్గరనున్న ఐనోనను స్థలమున నీళ్లు విస్తారముగా ఉండెను గనుక యోహాను కూడ అక్కడ బాప్తిస్మమిచ్చుచు ఉండెను (యోహాను 3:23ఎ).

ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మ మిచ్చెను.

వారు నీళ్లలోనుండి వెడలి వచ్చినప్పుడు ... (అపొ. 8:38, 39).

మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్ట బడితిమి (రోమా 6:4ఎ).

మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి (కొలస్సీ. 2:12).

## బాప్తిస్మం పొందినదెవరు?

తాము జీవితాలను క్రీస్తు ప్రభువుకు అర్పించుకొనడానికి తీర్మానం చేసుకోగల స్త్రీ పురుషులే బాప్తిస్మం పొందారు. ఇదియు బాప్తిస్మానికి అవసరమైన యితర కార్యాలను గ్రహించగల వయస్సు వచ్చినవారికే బాప్తిస్మమని అవి సూచిస్తున్నాయి.

బాప్తిస్మం పొందవలసిన వారెవరో బైబిలు యిలా చెప్పుతోంది: (1) సువార్త ప్రకటనను వినగలవారు (మార్కు 16:15), (2) సువార్తను నమ్మగలవారు (మార్కు 16:16), (3) మరియు మారుమనస్సు పొందగలవారు (అపొ. 2:38). బాప్తిస్మం పొందినవారు స్త్రీలు పురుషులు (అపొ. 8:12). (1) బోధ వినినట్టు చెప్పబడినవారు (అపొ. 8:12; 18:8), (2) సందేశాన్ని అంగీకరించి విశ్వసించినవారు (అపొ. 2:41; 8:12; 16:33, 34; 18:8). దేవుని కార్యమందలి విశ్వాసాన్ని బట్టి (కొలస్సీ. 2:12), హృదయ పూర్వకముగా లోబడినవారు (రోమా 6:17, 18), పాత జీవితానికి స్వస్తి చెప్పి, క్రీస్తుననుసరించే సమర్పణతో నూతన జీవితాన్ని ఆరంభించేవారు (రోమా 6:4–7).

బాప్తిస్మంతో జతకూడి ఆత్మ సంబంధమైన సంగతులను శిశువులు గ్రహించలేరు సరిగదా, బాప్తిస్మమందు అవసరమైన సమర్పణను కూడా వారు చేయలేరు. బోధింపబడి, ప్రభువునందు విశ్వసించి, తమ జీవితాలు మార్చుకొనడానికి తీర్మానించుకొని, యేసును సేవించడంలో తమ జీవితాలను గడపగోరినవారికి బాప్తిస్మం వర్తిస్తుంది.

పరలోక రాజ్యం పసిపిల్లలవంటివారితో నిర్మింపబడినదే (మత్తయి 19:14). ఆదాము పాపమునకు వారసులుగా వారు జన్మతో పాపులు కారు. కొన్ని మత సిద్ధాంతాల్లో బోధింపబడినట్టు చెరుపబడిన స్వభావంతో వారు జన్మించినవారు కారు.

మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను ఆదాము హవ్వలు తినిన తరువాత నరుడు చెడిపోయినవాడును నీతిపరుడునై ఉన్నాడని దేవుడు చెప్పలేదు. అయితే ఆయన ఏ మన్నాడంటే – ''ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకనివంటివాడాయెను'' (ఆది. 3:22ఎ). అందుకు శిక్ష జీవవృక్షమునుండి వేరు చేయబడడం – వారికిని, తమ వెంట వచ్చే తరములన్నిటిని ఆదామునందు, మనమందరము భౌతిక మరణాన్ని ఎదుర్కొంటాం (1 కొరింథీ. 15:22); కాని ఆత్మ సంబంధమైన పరిధిలో, ప్రతివాడు తన ఆత్మ సంబంధమైన పరిస్థితికి తానే బాధ్యుడు. మన దేహాల్లో జరిగించే దానిని బట్టి మన తీర్పు ఆధారపడియుంటుంది (2 కొరింథీ. 5:10), ఆదాము చేసిన దానిమీద కాదు.[11]

# బాప్తిస్మం యొక్క ఉద్దేశమేమి?

## యోహాను బాప్తిస్మము, క్షమాపణ

మెస్సీయా యొక్క రాకకు ప్రజలను సిద్ధపరచడమే యోహాను పనియై ఉంది (మత్తయి 3:3). అతడు తన ప్రకటనవలన మాత్రమేగాక, జనులను బాప్తిస్మానికి నడిపించడంలో కూడా ఈ పనిని జరిగించాడు. శిష్యత్వానికి సమర్పణ అవసరమని వారు గుర్తించేలా అతడు చేశాడు.

పాపక్షమాపణ పొందడానికిగాను బాప్తిస్మం అవసరమని వారు గుర్తించేలా అతడు వారి మనస్సులను సిద్ధపరచాడు. మార్కు 1:4; లూకా 3:3 ''పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మము''ను యోహాను ప్రకటించినట్టు చెప్పుతున్నాయి. పాపములను ఒప్పుకొంటూ (మత్తయి 3:6), క్షమాపణను వెదకుతూ జనులు యోహాను బాప్తిస్మానికి వచ్చారు.

## ''పాపక్షమాపణ నిమిత్తము''

ప్రభువైన యేసు యొక్క మరణము, పునరుత్థానముల తరువాత, పాపక్షమాపణ యేసు నామమున ప్రకటింపబడడం మొదటిగా యెరూషలేములో ఆరంభమయ్యింది (లూకా 24:46, 47). క్షమాపణ ముందుగా ప్రస్తావించబడింది, కాని క్షమాపణ ఆయన నామంలో కాదు. ప్రభువైన యేసు నామమున పాపక్షమాపణ తొలిగా ప్రకటించినవాడు పేతురు. వారు తమ ప్రభువును, క్రీస్తును సిలువ వేసినట్టు తాకబడినవారితో అతడిలా చెప్పాడు: ''మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తస్మము పొందుడి ...'' (అపో. 2:38ఎ). అతడు యెరూషలేములో ప్రకటించిన ఈ వర్తమానము సమస్త జనములకు ఉద్దేశింపబడింది (లూకా 24:47).

''పాపక్షమాపణ నిమిత్తము'' ఈ పద ప్రయోగం మత్తయి 26:28; మార్కు 1:4; లూకా 3:3; 24:47ల్లో కన్పిస్తుంది. మన పాపములు ముందుగానే క్షమింపబడినవి గనుక రక్తము చిందింపబడిందని గట్టిగా నమ్మేవాడు ఎవడును చెప్పడు (మత్తయి 26:28) లేదా మన పాపములు ముందుగానే క్షమింపబడినందున మనం మారుమనస్సు పొందాలని ఏ వివేకంగలవాడును తలంచడు (లూకా 24:47). అలాటప్పుడు, అపో. 2:38లో ''పాపములు క్షమింపబడినట్టుగా'' అనేదానికంటే ఆ ప్రయోగానికి వేరే అర్థం వస్తుందని ఎవరైనా ఎందుకు వాదిస్తారు? ''పాపక్షమాపణ నిమిత్తము'' అనేదానికి బదులు ''మరియు పాపక్షమాపణ'' అని లూకా 24:47లో కొన్ని చేతి ప్రతులు కలిగియున్నాయి. ఏదియెలాగున్నా, ''నిమిత్తము'' (Gk.: *kai*) అనేదానికి ఉన్నంతగా (Gk.: *eis*) ''మరియు'' అనేదానికి ఎక్కువ చేతి ప్రతుల అధికారం లేదని United Bible Societies మరియు *Nestle-Aland Greek Text* యొక్క ఇటీవల తర్జుమాలో వెలిబుచ్చబడింది.[12]

అపో. 2:38లో, మారుమనస్సు, బాప్తిస్మము అనేది ''మరియు'' అనేదానితో కలుపబడింది – రెండును ఒకే ఉద్దేశం కొరకు, అంటే – ''పాపక్షమాపణ.'' కొందరు పేతురు యొక్క ప్రతిపాదనను మోసగించడానికి ప్రయత్నించినవారై – రక్షణకు బాప్తిస్మం అవసరమని వారు నమ్మడానికి యిష్టపడరు. ఈ లేఖన భాగంలోని eisను బహు సహజమైన విధానంలో గ్రహించాలంటే, క్రొత్త నిబంధనలోని యితర సందర్భాలలో అది తర్జుమా చేయబడినట్టు

''పొందడానికిగాను'' అనే అర్థమే వస్తుంది.

''పాపక్షమాపణ నిమిత్తము'' (అని మత్తయి 26:28; మార్కు 1:4; లూకా 3:3; 24:47; అపొ. 2:38ల్లో ఉన్నట్టు) ''నిమిత్తము'' అనేదానికి గ్రీకు పదం *eis*. రోమా 6:3లో *eis*ను గూర్చి జె. బి. లైట్ ఫుట్ యిలా వ్రాశాడు: ''లోపలికి చేర్చుకొను అనే భావాన్ని విభక్తి ప్రత్యయం తెలుపుతుంది''; అని చెప్పి అతడిట్లన్నాడు: ''మార్కు 14లో *eis aphesin harmartion* [''పాపక్షమాపణ నిమిత్తము''] బాప్తిస్మం యొక్క ఉద్దేశాన్ని మరియు ఫలితాన్ని ఆ విభక్తి ప్రత్యయం తెలియజెప్పుతుంది.'' [13]

మార్కు 1:4లోని *eis* అంటే, ''పాపపరిహారము పొందునట్లు'' అర్థం – అని చార్లెస్ హాడ్జి చెప్పాడు.[14]

డగ్లస్ మూ యిలా వ్రాశాడు, ''క్రొత్త నిబంధనలో *baptizo* తరువాత *eis* అనేది ఒకేసారి రావడానికి మరో సందర్భంలో స్థానిక భౌతిక భావం (మార్కు 1:9లో ['యొర్దానులోనికి'] లేదా ఉద్దేశాన్ని సూచిస్తూ/ప్రతిఫలం (మత్తయి 3:11; అపొ. 2:38 ['పాపముల క్షమాపణ']; ...''[15]

బాప్తిస్మం పొందేవానికి బాప్తిస్మం యొక్క ఉద్దేశమేమో గ్రహించవలసిన అవసరం లేదని కొందరు ఆదరించి మాట్లాడారు. దేవునికి విధేయుడవ్వడానికి ఒకడు బాప్తిస్మం పొందినట్లయితే – బాప్తిస్మం యొక్క ఉద్దేశాన్ని తాను గ్రహించకపోయినా – అతడు క్షమించబడతాడు అని వారంటారు. బాప్తిస్మం మానవ భాగమేనన్న విషయాన్ని ఈ భావన అలక్ష్యం చేస్తుంది.

ఒక భర్త తన భార్యను బాధించినప్పుడు, ''నీవు నాకు ఒక డజన్ ఎర్ర గులాబీలు యిస్తే నేను నిన్ను క్షమిస్తానని'' అనుకో, తాను క్షమింపబడడానికిగాను అతడామెకు ఒక డజన్ ఎర్ర గులాబీలు యివ్వవచ్చు. అతడాపని జరిగించేది క్షమింపబడడానికి, ఆ ఉద్దేశంతో, క్షమాపణను ఆమె యిచ్చింది, అయితే తాను దానివల్ల క్షమింపబడునట్లుగా గులాబీలు యివ్వడం అతడు చేసాడు.

బాప్తిస్మము వద్ద పరిశుద్ధాత్మ (అను వరం) యివ్వబడుతుందనే గ్రహింపు అనవసరమని ఆక్షేపణ తెలియజేసినట్టయితే, అప్పుడు పాపక్షమాపణ అనే ఉద్దేశం కొరకే. బాప్తిస్మం పొందినప్పుడు పాపక్షమాపణ పొందినవారికి పరిశుద్ధాత్మ (అను వరం) యివ్వబడుతుంది. బాప్తిస్మము పాపక్షమాపణ నిమిత్తము గనుక, బాప్తిస్మము యొక్క ఉద్దేశాన్ని మనం గ్రహించవలసి ఉంటుంది. దానికి భిన్నంగా, పరిశుద్ధాత్మ అను వరాన్ని మనం గ్రహించనవసరం లేదు. ఎందుకంటె బాప్తిస్మము పరిశుద్ధాత్మను పొందడానికి కాదు.

''నేను నిన్ను క్షమించునట్లు ఒక డజను గలాబీలనిమ్ము; అప్పుడు నేను నీకొక ముద్దు యిస్తానని'' బాధింపబడిన భార్య తన భర్తతో చెప్పవచ్చు. క్షమింపబడడానికి గాను ఆమె భర్త ఒక డజను గులాబీల నివ్వవచ్చు, అప్పుడు తాను క్షమింపబడినందున ముద్దును పొందవచ్చు. క్షమింపబడడానికి మనం బాప్తిస్మం పొందాలి; అప్పుడు మనం క్షమింపబడినందున పరిశుద్ధాత్మ అను వరం అనుగ్రహింపబడుతుంది.

పాపములు క్షమింపబడునట్లుగా మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందుడి, దాని వెనువెంట పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురని పెంతెకొస్తు దినాన పేతురు యూదులకు తెలియజేశాడు.

### యేసు యొక్క బాప్తిస్మం

ప్రభువైన యేసు మనకు మాదిరిగా బాప్తిస్మం పొందినప్పుడు పాప రహితుడుగా ఉన్నాడు, అంటే మనం బాప్తిస్మం పొందక ముందే క్షమింపబడినవారమై పాపము లేనివారమైయుండాలని కొందరు ఉపదేశిస్తారు.

మన దృష్టి ఆయన మీద నిలిపి మన యెదుట ఉంచబడిన పందెములో పరుగెత్తడానికి ప్రభువు మనకు మాదిరియై ఉన్నాడు (హెబ్రీ. 12:2). ఆయన నడిచినట్టు మనం నడవాలి, తనకున్న స్వభావం లాంటిది మనకుండాలి, తాను క్రీస్తును పోలి నడుచుకొన్న ప్రకారం మనం పౌలును పోలి నడుచుకోవాలి (1 యోహాను 2:6; ఫిలిప్పీ. 2:5; 1 కొరింథీ. 11:1). నీతి కొరకు శ్రమ పడడంలో ప్రభువు మనకు మాదిరియైయున్నాడని పేతురు వ్రాశాడు (1 పేతురు 2:21). క్రీస్తు ప్రభువు తన ప్రాణమును పెట్టినట్టు సహోదరుల కొరకు మనమును మన ప్రాణమును పెట్ట బద్ధులమై ఉన్నాము (1 యోహాను 3:16).

ప్రభువు మనకు మాదిరియై ఉన్నాడంటే, ఆయన చేసినదంతా మనం చేయాలని, అదే ఉద్దేశము కొరకు చేయాలని దాని భావమా? తన మాదిరిని వెంబడించడంలో ఈ క్రింది సూత్రాలు మనలను నడిపించగలవు.

మొదటిది, ప్రభువు చేసిన కొన్ని కార్యాలు తాత్కాలికమైనవి మనం వెంబడించడానికి అవి మాదిరిగానుండనవసరం లేదు. ఆయన పెండ్లి చేసికో కోరలేదు. ఆయనకు పిల్లలుగాని గృహంగాని లేదు (లూకా 9:58). ముప్పై ఏండ్ల ప్రాయంలో బాప్తిస్మం పొంది, సువార్త ప్రకటింపనారంభించాడు తనకు ప్రతినిధులుగా పన్నెండుమంది అపొస్తలులను ఏర్పరచుకున్నాడు (లూకా 3:21-24; 6:13). తనను తాను పోషించుకునేదానికి బదులు తన కాలాన్ని ఉపదేశంలో గడుపునట్లు యితరుల వద్దనుండి ఆర్థిక సహాయాన్ని ఆయన పొందాడు (లూకా 8:3).

రెండవది, ఆయన చేసిన కొన్ని సంగతులు సూత్రంలోనే మాదిరులుగాని వాటిని మనం చేయనవసరం లేదు. ధర్మశాస్త్రం ప్రకారం ఆయన సున్నతి పొందాడు (లూకా 2:21), అయితే అది మనకు విధిగా లేదు (గలతీ. 6:15). ఆయన బాప్తిస్మం పొందిన తరువాత, ఆయన నలువది దినాలు ఉపవాసముండి; అప్పుడు ఆయన తన పరిచర్యను ఆరంభించాడు (మత్తయి 4:2). సబ్బాతు దినాన ఆయన సమాజ మందిరాల్లో బోధించాడు (లూకా 4:16, 31, 44; 6:6), పస్కాను ఆచరించాడు (లూకా 22:15, 16), మరియు జంతు బలులను అర్పించుడని పాత నిబంధన ఆజ్ఞలను గైకొనుడని ఆయన యూదులకు బోధించాడు (మత్తయి 19:17; లూకా 5:14; 17:14). ఆయన ధర్మశాస్త్రం క్రింద జన్మించి దానికి లోబడినవాడై, దేవునికి ఎలా లోబడాలో మాదిరి కనుపరచాడు (గలతీ. 4:4). ప్రభువు వీటినన్నిటిని అనుసరించినా, నేడు మనమీద రుద్దబడలేదు (గలతీ. 3:24, 25; హెబ్రీ. 7:12, 19; 10:9).

మూడవది, ఆయన జరిగించిన కొన్ని విషయాలు సూత్రాన్ని బట్టి అనుసరించేవే గాని, అదే పని చేయాలని కాదు. చేప నోటనుండి పేతురు తెచ్చిన నాణెముతో ఆయన పన్ను చెల్లించాడు (మత్తయి 17:24-27). మనం పన్నులు చెల్లించాలి (రోమా 13:6), కాని చేప నోటనుండి తెచ్చిన డబ్బుతో కాదు. వినయమైన సేవకు మాదిరిగా ఆయన తన శిష్యుల కాళ్లను కడిగాడు (యోహాను 13:5-15), దానిని తన శిష్యులు సూత్రంలో అనుసరించాలే గాని అలాటి ఆచరణనే చేయనక్కర లేదు.

నాల్గవది, ఆయన చేసిన కొన్ని ఆచరణలో పెట్టాలి అయితే వేరే ఉద్దేశం కొరకు. క్రీస్తు ప్రభురాత్రి భోజనాన్ని జరిగించింది మాదిరి కొరకే, అయితే ఆయన తనను జ్ఞాపకం చేసికోవాలనే ఉద్దేశం కొరకు చేయలేదు (1 కొరింథీ. 11:23–25) మరియు ఆయన ఇతరుల కొరకు మన ప్రాణాలు పెట్టాలని చూపాడు (1 పేతురు 2:21; 1 యోహాను 3:16). ఇతరుల కొరకు మనం చనిపోవచ్చు, కాని ప్రభువు తన రక్తాన్ని చిందించిన ఉద్దేశం కొరకు చనిపోలేం (మత్తయి 26:28).

మనం బాప్తిస్మం పొందాలి, అయితే ప్రభువు ఏ ఉద్దేశంతో పొందాడో అదే ఉద్దేశం కొరకు కాదు. ఆయన యోహాను బాప్తిస్మాన్ని పొందాడు. యోహాను పాపక్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమై బాప్తిస్మమిచ్చాడు (మార్కు 1:4; లూకా 3:3). తన బాప్తిస్మానికి వచ్చినవారు తమ పాపములను ఒప్పుకొంటూ వచ్చారు (మత్తయి 3:6), అంటే, యోహాను ప్రకటించిన క్షమాపణను వెదకుతూ వారు వచ్చినట్టు సూచింపబడింది. యోహాను బాప్తిస్మానికి వచ్చిన యితరుల వలె పాపాలు క్షమింపబడగోరి, మారుమనస్సు పొందిన పాపిగా ఆయన బాప్తిస్మం పొందలేదు.

బాప్తిస్మమందు ప్రభువైన యేసు మనకు నిజమైన మాదిరియై ఉండడు, ఎందుకంటే ఆయన పాపం చేయలేదు; గనుక ఆయన తన పాపం విషయమై మారుమనస్సు పొందనేరడు. ఆయన బాప్తిస్మం పొందింది నీతి యావత్తు నెరవేర్చడానికే. యేసు పొందిన బాప్తిస్మం మన కొరకు కాదు. ఆయన యోహాను బాప్తిస్మాన్ని పొందాడు. ప్రభువైన యేసువలె నేడు మనం యోహాను బాప్తిస్మం పొంది యున్నట్టయితే, మనం తిరిగి బాప్తిస్మం పొందవలసి ఉంటుంది (అపొ. 19:1–5).

ప్రభువైన యేసు బాప్తిస్మంలోని ఉద్దేశం ''నీతియావత్తు నెరవేర్చుటకు'' (మత్తయి 3:15). ఆయన మాత్రమే ఆ ఉద్దేశం కొరకు బాప్తిస్మం పొందగలడు. ఆయన తన బాప్తిస్మం యొక్క ఉద్దేశాన్ని ఎలా ఎరిగియున్నాడో మనమును మన బాప్తిస్మం యొక్క ఉద్దేశాన్ని ఎరిగియుండాలి. మనం ఏమి చేయాలి అనేదానికి ఆయన బాప్తిస్మం మాదిరియై ఉందే కాని, మనం ఎందుకు బాప్తిస్మం పొందాలో దానికి మాదిరి కాదు. ఆయన కేవలం నీతి కార్యములే జరిగించి పాపము లేనివాడుగా ఉన్నందున, ''నీతియావత్తు నెరవేర్చుటకు'' ఆయన బాప్తిస్మం పొందగలడు. దానికి భిన్నంగా ఏమి చేయాలి అనేదానికి ప్రభువు మనకు మాదిరి గాని అవి ఎందుకు చేయాలనేదానికి కాదు.

అయిదవది, కొన్ని విషయాలలో సూత్రంలోను, ఆచరణలోను, ఉద్దేశంలోను క్రీస్తు మనకు మాదిరి. ఉదాహరణకు, ప్రేమకు, పరిచర్యకు, కనికరమునకు, తనను సమర్పించుకొనడానికి ఆయనను మనకు మాదిరిగా ఆలోచించు (రోమా 15:2, 3ఎ). ఈ మార్గాలలో మనం ఆయనను సంపూర్ణంగా వెంబడించాలి.

## సంగ్రహం

బాప్తిస్మము యొక్క ఉద్దేశము పాపక్షమాపణ కొరకనే సంగతిని మనం గ్రహించాలి. ప్రభువైన యేసు దాని నాజ్ఞాపించాడు; పేతురును తక్కిన అపొస్తలులును దానిని ప్రకటించారు, మనం దానికి లోబడి తీరాలి.

బాప్తిస్మం ఈ విధంగా సంగ్రహం చేయబడింది: ''ఆది క్రైస్తవులచే ఆచరింపబడిన ప్రదర్శనాత్మకమైన కర్మ బాప్తిస్మం. పాపమువలన కలిగిన సమస్త కల్మషము కడిగివేయబడడం

దాని ఉద్దేశం; ఆ విధంగా అతని లేక ఆమె యొక్క నూతన జీవితపు సిద్ధతను ఆరంభిస్తుంది. దాని ప్రాథమిక రూపంలో, సభ్యునిచే విశ్వాసపు ఒప్పుకోలు జరుగుతుంది, దానివెంట యేసుక్రీస్తు నామంలో నీటియందు సంపూర్ణంగా ముంచబడడం జరుగుతుంది.''[16]